


VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 115 | శనివారం 26 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8 | వెల : 2/-

# గంగమ్మ ఒడికి

## ఖైరతాబాద్ మహాగణపతి...



హైదరాబాద్‌లోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన వేడుకలు శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో 'పంచముఖ సంకటహర మహాగణపతి' గా భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారి విగ్రహాన్ని వేలాది మంది భక్తుల జయజయధ్వానాల మధ్య హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఉదయం 9.30 గంటలకు ఖైరతాబాద్ నుంచి మహాగణపతి శోభాయాత్ర వైభవంగా – మిగతా2లో

## 13 నెలల్లోనే గూగుల్.. 17 నెలల్లో ఆర్సెలర్..

# ఏపీ స్పీడ్ ఇదేనన్న లోకేశ్

2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ ప్రధాన గ్రోత్ ఇంజన్‌గా నిలవాలని, ఈ అభివృద్ధి ప్రయాణంలో పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. అహ్మదాబాద్‌లో సీఐఐ (కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) ఆధ్వర్యంలో జరిగిన పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్‌షోలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుజరాత్ పారిశ్రామిక స్ఫూర్తి దేశానికి ఆదర్శమని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆ రాష్ట్రం సాధించిన ప్రగతి అద్భుతమని కొనియాడారు. వైబ్రంట్ గుజరాత్ మోడల్ స్ఫూర్తితో ఏపీ కూడా శరవేగంగా దూసుకెళ్తోందని, ఈ ప్రగతిలో గుజరాత్ పారిశ్రామిక రంగం భాగస్వామి కావాలని ఆయన కోరారు.



2

## దావూద్ ఇబ్రహీంపై ఐఎస్ఐ కొత్త వ్యూహం..

# భారత్ భయంతో పక్కా ప్లాన్!

అంతర్జాతీయ ఉగ్రవాది, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం విషయంలో పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ తన వ్యూహాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. అతడిని ఉపయోగించుకోవడం కంటే, అతడి భద్రతకే ఇప్పుడు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలోనే దావూద్ నివాసాన్ని కరాచీ పోర్టుకు సమీపంలోని ఒక సురక్షిత ప్రాంతానికి మార్చినట్లు సమాచారం.


2

# అమెరికాతో చర్చలకు

# ఇరాన్ 7 రోజుల ఫార్ములా

- అమెరికాతో చర్చలకు ఇరాన్ నుంచి కొత్త ప్రతిపాదన
- ఏడు రోజుల్లో చర్చలు పునఃప్రారంభించాలని ఫార్ములా
- హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధమని వెల్లడి
- మధ్యవర్తుల ద్వారా అమెరికాకు చేరిన ప్రతిపాదన


2

## ఓట్ల తొలగింపు పై బీజేపీ కుట్ర..

### మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు


2

- అర్హులైన ఓటర్లకూ నోటీసులిస్తున్నారని విమర్శ
- గతంలో పలుమార్లు ఓటు వేసిన వారినీ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ
- సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలని డిమాండ్
- అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలన్న మహేశ్ గౌడ్

## సిక్కింలో వరద బీభత్సం..

### కొండచరియలు విరిగిపడి కూలిన ఇళ్లు



సిక్కింలో వరదలు బీభత్సం సృష్టించాయి. గురువారం రాత్రి పలు ప్రాంతాల్లో కురిసిన భీకర వర్షాలకు వరదలు వచ్చాయి. వర్షాలకు వెస్ట్ సిక్కింలోని యుక్సోం–తషిడింగ్ పరిధిలోని రింబి గ్రామంలో కొండచరియలు విరిగి పడ్డాయి. దీంతో పలు ఇల్లు ధ్వంసమయ్యాయి. దాంతోపాటు ఇళ్ల శకలాలు, బురదతో కూడిన వరద లోతట్టు ప్రాంతాల్లోకి – మిగతా2లో

## ఖైరతాబాద్ పై బీజేపీ ఫోకస్.. ఉపఎన్నికతో

## హైదరాబాద్‌లో కొత్త రాజకీయ సమీకరణాలకు తెర

ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక నేపథ్యంలో తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లో తన రాజకీయ స్థావరాన్ని మరింత బలోపేతం చేసుకునే ప్రయత్నంలో ఉన్న బీజేపీ.. ఖైరతాబాద్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు గతంలోనూ గెలుపు అనుభవం ఉండటంతో ఉపఎన్నిక మూడు పార్టీలకు కీలకంగా మారింది.

**సుప్రీంకోర్టు తీర్పుతో ఉపఎన్నికకు మార్గం**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన దానం నాగేందర్.. అనంతరం కాంగ్రెస్‌లో చేరి 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. – మిగతా2లో



# ఎన్నికల సంఘంలో

## విభేదాలు అంటూ కథనం..


2

- ప్రస్తుత నియామక చట్టాన్ని సవరించాలని కేంద్రానికి డిమాండ్
- ప్రధాని, ప్రతిపక్ష నేతతో పాటు సీజేఐ కూడా కమిటీలో ఉండాలన్న జగన్
- ఈసీలో కమిషనర్ల అభ్యంతరాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సూచన
- ఏపీలో గతంలో తమ అభ్యంతరాలను పట్టించుకోలేదని ఆరోపణ

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL25/A9153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# 13 నెలల్లోనే గూగుల్..17 నెలల్లో ఆర్సెలర్.. ఏపీ స్పీడ్ ఇదేనన్న లోకేశ్

వైబ్రంట్ గుజరాత్ మోడల్ స్ఫూర్తితో ఏపీ కూడా శరవేగంగా దూసుకెళ్తోందని, ఈ ప్రగతిలో గుజరాత్ పారిశ్రామిక రంగం భాగస్వామి కావాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో, వేగవంతమైన నిర్ణయాలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని లోకేశ్ తెలిపారు. తమ ప్రభుత్వ పనితీరుకు ఫలితాలే నిదర్శనమని, 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకే వచ్చాయని గుర్తుచేశారు. ఏపీలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, మాటలకే పరిమితం కాకుండా చేతల్లో వేగం చూపిస్తున్నామని వివరించారు. గుజరాత్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే, ఏపీలో కేంద్రం సహకారంతో 'నాయుడు-మోదీజీ' జోడీతో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ వేగానికి ఉదాహరణగా గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టులను లోకేశ్ ప్రస్తావించారు. విశాఖలో గూగుల్ ఏఐ హబ్, డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను కేవలం 13 నెలల్లో పూర్తి చేశామని తెలిపారు. అదేవిధంగా, సుమారు 12 బిలియన్ డాలర్ల పెట్టుబడితో రానున్న ఆర్సెలర్ మిట్టల్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించిన భూసేకరణ, పర్యావరణ అనుమతులు, పునరావాసం వంటి క్లిష్టమైన ప్రక్రియలను కేవలం 17 నెలల్లో పూర్తి చేశామని వివరించారు. పెట్టుబడిదారుల సమస్యలను వ్యక్తిగత సమస్యగా కాకుండా, వ్యవస్థాగత సమస్యగా చూసి శాశ్వత పరిష్కారాలు చూపుతామని భరోసా ఇచ్చారు. అందుకే కొందరు తనను సరదాగా 'ఆంధ్రా డోలో-650' అని పిలుస్తారని అన్నారు. పెట్టుబడిదారులను కేవలం అనుమతుల కోసం వచ్చేవారిగా కాకుండా రాష్ట్ర అభివృద్ధిలో దీర్ఘకాలిక భాగస్వాములుగా చూస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. 'స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్' అనే మూడు సూత్రాలతో ముందుకెళ్తున్నామన్నారు. రాష్ట్రంలో క్లస్టర్ ఆధారిత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా వంటి 23 రంగాల్లో ప్రత్యేక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విశాఖ, అమరావతి, తిరుపతిలను ప్రత్యేక ఆర్థిక రీజియన్లుగా తీర్చిదిద్దుతామని, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన అనుభవంతో అమరావతిని కూడా ఉన్నతంగా నిర్మిస్తామని చంద్రబాబు పట్టుదలతో ఉన్నారని అన్నారు.

# గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహాగణపతి...

యాత్ర ప్రారంభంలో దానం నాగేందర్ గణనాథుడి ఎదుట డ్యాన్స్ చేసి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులు చేసిన నినాదాలతో పరిసర ప్రాంతాలన్నీ మార్మోగాయి. ఈ శోభాయాత్ర సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్, తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకుంది. ఎన్టీఆర్ మార్గ్‌లో ఏర్పాటు చేసిన క్రేన్ నంబర్ 4 వద్దకు విగ్రహాన్ని చేర్చిన అనంతరం, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 2.15 గంటలకు భారీ క్రేన్ల సహాయంతో విగ్రహాన్ని సాగరంలో నిమజ్జనం చేశారు. తమ ఆరాధ్య దైవమైన గణనాథుడికి భక్తులు అశ్రునయనాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. పోలీసు యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జన ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. భాగ్యనగరంలో ఎంతో ప్రత్యేకత ఉన్న బాలాపూర్ వినాయకుడి లడ్డూను రూ.39 లక్షలకు సామ ప్రణీత్ రెడ్డి దక్కించుకున్నారు. గతేడాది బాలాపూర్ గణేశుడి లడ్డూ ధర రూ.35 లక్షలు పలుకగా.. ఈ సారి రూ.4 లక్షలు అదనంగా లడ్డూ ధర పలికింది. అర్బన్ గ్రూప్‌కు చెందిన ప్రణీత్ రెడ్డి లడ్డూను వేలం పాటలో దక్కించుకున్నారు. అలాగే ఈ వేలం పాటలో మర్రి రవికిరణ్ రెడ్డి (చంపాపేట్), కేవీఏ ఫ్లవర్ మర్చంట్- కందాడ శాలిని వీరేందర్ రెడ్డి (చంపాపేట్), కంచర్ల శివా రెడ్డి (హస్తినాపురం), ది సుషీ కో- సామ దయానంద్ రెడ్డి, సామ వరణంద్ రెడ్డి(లండన్), జీఎన్‌ఆర్ డెవలపర్స్- గడ్డం నవీన్ రెడ్డి (హస్తినాపురం), శ్రీకాంత్- పీఎస్‌కే గ్రూప్, ఇబ్రాం ప్రత్యూష్ (బాలాపూర్) పాల్గొన్నారు. చివరకు రూ.39 లక్షలకు ప్రణీత్ రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్నారు. 21 కిలోల బాలాపూర్ గణేశుడి లడ్డూ కోసం 9 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో ఐదు కంపెనీలు ఉండటం విశేషం. కేవలం లడ్డూ కోసమే ఎన్‌ఆర్‌ఐలు బాలాపూర్‌కు తరలివచ్చారు. ఈ ఏడాది రూ.39 లక్షలకు చేరింది. బాలాపూర్ వినాయకుడి లడ్డూను సొంతం చేసుకుంటే సుఖసంతోషాలతో పాటు సిరిసంపదలూ కలుగుతాయని భక్తుల నమ్మకం.

# ఓట్ల తొలగింపు పై బీజేపీ కుట్ర.. మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు

అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. పౌరులకు నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ డిమాండ్ చేసినట్టుగా ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని అన్నారు. లేకపోతే వారిని ప్రభుత్వం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో పుట్టిన పౌరులకు, గతంలో పలుమార్లు ఓటు వేసిన వారికి కూడా నోటీసులు ఇస్తూ ఇబ్బంది పెడుతున్నారని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలని అన్నారు. నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జనం అతిపెద్ద పండుగల్లో ఒకటని మహేశ్ కుమార్ చెప్పారు. గణనాథుడిని సాగనంపుతూ రాష్ట్రం వ్యవసాయం, ఆరోగ్యం, విద్య సహా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిగా అందాలని ఆకాంక్షించారు. మరోసారి ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్‌కు ఉండాలని కోరుకున్నామని చెప్పారు.

## ఖైరతాబాద్ పై బీజేపీ ఫోకస్.. ఉపఎన్నికతో హైదరాబాద్‌లో కొత్త రాజకీయ సమీకరణాలకు తెర

అనంతరం కాంగ్రెస్‌లో చేరి 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత పిటిషన్లు దాఖలయ్యాయి. తెలంగాణ హైకోర్టు ఆయనను అనర్హుడిగా ప్రకటించి ఖైరతాబాద్ స్థానాన్ని ఖాళీగా ప్రకటించగా, తాజాగా సుప్రీంకోర్టు కూడా ఆ నిర్ణయాన్ని సమర్థించింది. దీంతో ఖైరతాబాద్‌లో ఉప ఎన్నికకు మార్గం సుగమమైంది.

**బీజేపీకి ఎందుకు కీలకం?**

ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీజేపీకి గతం నుంచే ఒక రాజకీయ బేస్ ఉంది. 2014లో బీజేపీకి చెందిన చింతల రామచంద్రారెడ్డి ఈ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. 2023 ఎన్నికల్లోనూ ఆయన బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి 38,094 ఓట్లు సాధించారు. అదే ఎన్నికల్లో దానం నాగేందర్ 67,368 ఓట్లతో గెలవగా, కాంగ్రెస్ అభ్యర్థి పి.విజయారెడ్డికి 45,358 ఓట్లు వచ్చాయి. అందువల్ల గత ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే బీజేపీకి పూర్తిగా కొత్త నియోజకవర్గం కాదని చెప్పవచ్చు. ఇప్పటికే ఉన్న పార్టీ క్యాడర్, గత ఎన్నికల్లో వచ్చిన ఓట్లను మరింతగా పెంచుకోవడం బీజేపీ వ్యూహంలో భాగంగా ఉండొచ్చనే చర్చ జరుగుతోంది.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ కూడా వెనక్కి తగ్గే పరిస్థితి లేదు**

ఖైరతాబాద్ ఉపఎన్నికను కాంగ్రెస్ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశముంది. దానం నాగేందర్ గతంలో ఇక్కడి నుంచి పలుమార్లు విజయం సాధించడంతో నియోజకవర్గంలో ఆయనకు ఉన్న వ్యక్తిగత రాజకీయ పరిచయాలు కాంగ్రెస్‌కు కీలక అంశంగా మారవచ్చు. మరోవైపు 2023లో ఇదే స్థానం నుంచి బీఆర్ఎస్ గెలిచింది. దీంతో తమ సిట్టింగ్ స్థానాన్ని తిరిగి సాధించాలనే లక్ష్యంతో ఆ పార్టీ కూడా అభ్యర్థి ఎంపికపై దృష్టి పెట్టే అవకాశం ఉంది.

**ఖైరతాబాద్ ఓటర్ల సమీకరణం కూడా కీలకమే**

ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉన్నత ఆదాయ వర్గాల ప్రాంతాలతో పాటు మధ్యతరగతి కాలనీలు, పలు బస్తీలు కూడా ఉన్నాయి. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్లు 36, 45, 54, ఫిలింనగర్ వంటి ప్రాంతాలతో పాటు బంజారాహిల్స్, సనత్‌నగర్ పరిధిలోని కొన్ని ప్రాంతాలు కూడా నియోజకవర్గంలో ఉన్నాయి. 2026 ఓటర్ల జాబితా సవరణ అనంతరం ఇక్కడ సుమారు 1.86 లక్షల మంది ఓటర్లు ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ముస్లిం ఓటర్లు కూడా గణనీయంగా ఉండటంతో ఈ నియోజకవర్గంలో మైనారిటీ ఓటింగ్ సరళి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో అభ్యర్థుల ఎంపికతో పాటు వివిధ సామాజిక వర్గాల మధ్య ఓట్ల సమీకరణ కూడా ఫలితాన్ని ప్రభావితం చేసే అంశంగా మారవచ్చు.

**జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు సెమీఫైనల్‌గా?**

ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితాన్ని మూడు ప్రధాన పార్టీలు హైదరాబాద్‌లో తమ సంస్థాగత బలాన్ని అంచనా వేసుకునేందుకు ఉపయోగించుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా రాబోయే గ్రేటర్ హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఈ ఫలితం రాజకీయంగా చర్చనీయాంశంగా మారవచ్చు. అందుకే ఖైరతాబాద్ కేవలం ఒక అసెంబ్లీ స్థానానికి సంబంధించిన ఉపఎన్నికగా కాకుండా.. హైదరాబాద్ రాజకీయాల్లో తమ బలాన్ని చాటుకునే వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు చూస్తున్నాయి. అయితే ఉపఎన్నికలో తుది సమీకరణాలు అభ్యర్థుల ఎంపిక, పార్టీలు అనుసరించే ప్రచార వ్యూహం, స్థానిక సమస్యలు, వివిధ సామాజిక వర్గాల ఓటింగ్ సరళిపై ఆధారపడి ఉండనున్నాయి. ప్రస్తుతం మాత్రం ఖైరతాబాద్ కేంద్రంగా మూడు ప్రధాన పార్టీల కదలికలు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.

# ఎన్నికల సంఘంలో విభేదాలు అంటూ కథనం..

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)లో అంతర్గత విభేదాలు ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనం రావడం, దేశవ్యాప్తంగా ప్రకంపనలు రేగడంపై వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం జగన్ స్పందించారు. ఈసీ పనితీరు, నియామకాల పద్ధతిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక సుదీర్ఘ పోస్ట్ చేశారు. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం ఉద్దేశించిన 'చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అండ్ అదర్ ఎలక్షన్ కమిషనర్స్ యాక్ట్, 2023'ను పునఃసమీక్షించి, సవరించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల జాతీయ మీడియాలో వచ్చిన కథనాలను జగన్ తన పోస్టులో ప్రస్తావించారు. ఎన్నికల సంఘం తీసుకున్న పలు నిర్ణయాలు, ఓటర్ల జాబితాల రూపకల్పన, ఈసీఐనెట్ నిర్వహణ వంటి అంశాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న వార్తలు ప్రజల్లో తీవ్రమైన ప్రశ్నలు, సందేహాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణల కంటే.. ఏయే అంశాలపై అభ్యంతరాలు నమోదయ్యాయి, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు, ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పులు, తొలగింపులు, పునరుద్ధరణ ప్రక్రియ ఎంత పారదర్శకంగా జరిగిందనే దానిపై ప్రజలకు స్పష్టత అవసరమని జగన్ నొక్కిచెప్పారు. ఈ విషయాలపై ప్రజలకు నమ్మకం కలిగించే చర్యలు తక్షణమే చేపట్టాలని సూచించారు. ఈ నేపథ్యంలో, గతంలో తాము కూడా మద్దతు ఇచ్చిన 2023 నాటి ఎన్నికల కమిషనర్ల నియామక చట్టాన్ని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని జగన్ పేర్కొన్నారు. ఈ భయాలను తొలగించి, సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వమే ముందుకు రావాలని కోరారు. ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)లతో కూడిన త్రిసభ్య కమిటీ ద్వారానే ఎన్నికల కమిషనర్లను నియమించే పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. "పరీక్ష రాసే విద్యార్థే, తన ఎగ్జామినర్ ను నియమించుకుంటే, ఆ అధికారి ఎంత నిజాయతీపరుడైనా ఆరోపణలకు ఆస్కారం ఉంటుంది. ఆ స్థానంలో ఒక తటస్థ వ్యక్తి ఉంటేనే మేలు" అని జగన్ ఉదహరించారు. ఈ మార్పు ఎన్నికల సంఘంపై ప్రజల గౌరవాన్ని, విశ్వాసాన్ని కచ్చితంగా పునరుద్ధరిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీ ఎదుర్కొన్న అనుభవాలను కూడా జగన్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఏపీలో ఎస్ఐఆర్ ప్రక్రియ సమయంలో అధికార పార్టీ తన అధికారాన్ని దుర్వినియోగం చేసిందని, అనేక సందర్భాల్లో తమ విజ్ఞప్తులను పట్టించుకోలేదని ఆరోపించారు.

## దావూద్ ఇబ్రహీంపై ఐఎస్ఐ కొత్త వ్యూహం.. భారత్ భయంతో పక్కా ప్లాన్!

అతడిని ఉపయోగించుకోవడం కంటే, అతడి భద్రతకే ఇప్పుడు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలోనే దావూద్ నివాసాన్ని కరాచీ పోర్టుకు సమీపంలోని ఒక సురక్షిత ప్రాంతానికి మార్చినట్లు సమాచారం. భవిష్యత్తులో భారత్ ఏదైనా ఆపరేషన్ చేపడితే, అక్కడి నుంచి సులభంగా తప్పించుకునేందుకే ఈ ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. గతేడాది మేలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత దావూద్ భద్రత విషయంలో ఐఎస్ఐ మరింత అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. ఒకవేళ దావూద్ భారత ఆపరేషన్‌లో మరణిస్తే, ఇన్నాళ్లూ తమ దేశంలో లేడని చెబుతున్న పాకిస్థాన్ వాదన అబద్ధమని ప్రపంచానికి తెలిసిపోతుందనే భయంతో ఐఎస్ఐ ఈ చర్యలు చేపడుతోంది. దావూద్ అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, ప్రస్తుతం కరాచీలోనే ఉన్నట్లు నిఘా వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఐఎస్ఐకి దావూద్ వ్యవహారం కత్తి మీద సాములా మారింది. లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలకు నిధులు సమకూర్చడానికి దావూద్ నడిపే మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌పైనే ఐఎస్ఐ ఆధారపడింది. అయితే, ప్రస్తుతం డ్రగ్స్ వ్యాపారాన్ని విస్తరించడం కంటే దావూద్ ఆరోగ్యం, భద్రతకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండటం గమనార్హం. దీంతో ఉగ్రసంస్థలకు నిధుల సేకరణపై ప్రభావం పడుతోంది. మరోవైపు, డీ-కంపెనీలో అంతర్గత సమస్యలు కూడా తలెత్తాయి. దావూద్ అనారోగ్యంతో ఉండటంతో తదుపరి నాయకత్వం కోసం అతడి సోదరుడు అనీస్ ఇబ్రహీం, నమ్మినబంటు ఛోటా షకీల్ మధ్య వారసత్వ పోరు మొదలైంది. ఇదే సమయంలో భారత ప్రభుత్వం డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపడం, దావూద్ ముఖ్య అనుచరుడు సలీం డోలాను అరెస్ట్ చేయడంతో డీ-కంపెనీ కార్యకలాపాలు దెబ్బతిన్నాయి. ఈ పరిణామాలన్నీ ఐఎస్ఐకి తలనొప్పిగా మారాయి. ఒకవైపు ఎఫ్ఏటీఎఫ్ నిఘా, మరోవైపు డీ-కంపెనీ బలహీనపడటం పాక్‌కు ఇబ్బందికరంగా మారింది. దావూద్ నెట్‌వర్క్ బలహీనపడటం భారత భద్రతా సంస్థలకు సానుకూల అంశమని, దేశంలో మాదకద్రవ్యాల సమస్యను తగ్గించడానికి ఇది దోహదపడుతుందని అధికారులు విశ్లేషిస్తున్నారు.

## అమెరికాతో చర్చలకు ఇరాన్ 7 రోజుల ఫార్ములా

అమెరికాతో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలను చల్లార్చే దిశగా ఇరాన్ ఒక కీలక ప్రతిపాదనను ముందుంచింది. హార్మూజ్ జలసంధిని తిరిగి తెరిచి, కేవలం ఏడు రోజుల్లోనే విస్తృత చర్చలను పునఃప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఈ ప్రతిపాదనను మధ్యవర్తుల ద్వారా ఈ వారంలోనే అమెరికా అధికారులకు పంపినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ స్వయంగా వెల్లడించారు. న్యూయార్క్‌లో జరుగుతున్న ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం సందర్భంగా ఆయన ఈ వివరాలు తెలిపారు. అయితే, ఈ ప్రతిపాదనపై వైట్‌హౌస్ ఇంకా స్పందించలేదు. ప్రపంచం లోని చమురు సరఫరాలో దాదాపు 20 నుంచి 25 శాతం హార్మూజ్ జలసంధి గుండానే జరుగుతుంది. ఫిబ్రవరిలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల తర్వాత, టెహ్రాన్ ఈ మార్గంలో మైన్‌లు పెట్టి నౌకల రాకపోకలను దాదాపుగా నిలిపివేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ ప్రతిపాదనకు ప్రాధాన్యం ఏర్పడింది. ఇటీవల ఐరాస సమావేశంలో మాట్లాడిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ చర్చలకు రాకపోతే 'విధ్వంసం' తప్పదని తీవ్రంగా హెచ్చరించారు. దీనికి బదులిచ్చిన ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, బయటి శక్తుల నుంచి తమను తాము రక్షించుకోవడానికి తగినంత శక్తి అవసరమని, అయితే చర్చలకు, దౌత్యానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమమే ఈ వివాదానికి మూలకారణం. ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేయకుండా చూడాలని అమెరికా పట్టుబడుతుండగా, శాంతియుత అణు సాంకేతికతను అభివృద్ధి చేసే హక్కు తమకు ఉందని ఇరాన్ వాదిస్తోంది. తాజా ప్రతిపాదనలోని ఏడు రోజుల ప్రక్రియలో అణు అంశంపై చర్చిస్తారో? లేదో? అరాఘ్చీ వెల్లడించలేదు.

## సిక్కింలో వరద బీభత్సం.. కొండచరియలు విరిగిపడి కూలిన ఇళ్లు

దాంతోపాటు ఇళ్ల శకలాలు, బురదతో కూడిన వరద లోతట్టు ప్రాంతాల్లోకి ప్రవహించింది. దీంతో వాహనాల రాకపోకలు కూడా స్తంభించిపోయాయి. అయితే, కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. మరికొద్ది రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే, రాజధాని గ్యాంగ్‌టక్‌లోనూ భారీ వర్షాలు కురిశాయి. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. బురదతో కూడిన వరద రోడ్లపై ప్రవహించడంతో వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. కాగా.. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని గ్యాంగ్‌టక్ జిల్లా విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (డీడీఎంఏ) అధికారులు అంచనా వేస్తున్నారు. గురువారం రింబి గ్రామంలో వారు పర్యటించారు. ఇళ్లు డ్యామేజ్ అయిన బాధితులతో మాట్లాడారు. అలాగే బోజోగ్‌హరి సమీపం లోని లూయింగ్-రంకా హైవే, లింగ్‌డింగ్, హైకోర్ట్ రోడ్, టీఎన్ఏ గేట్, వీఐపీ కాలనీ,పంగ్‌థాంగ్-లింగ్‌డాక్ రోడ్, పమ్రో గాన్, ఫెన్‌జాంగ్ తదితర ప్రాంతాలను కూడా పరిశీలించారు.

**స్తంభించిన రోడ్డు రవాణా**

కొండచరియలు, వరదల కారణంగా వెస్ట్ సిక్కింలోని పలు ప్రాంతాల్లో రోడ్డు రవాణా స్తంభించిపోయింది. అలాగే సిచీలోని సివేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, ప్రజా మౌలిక సదుపాయాలకూ నష్టం వాటిల్లింది. ఎంచెయ్ స్కూల్ వద్ద బురద పేరుకుపోయింది. ముందుజాగ్రత్త చర్యగా వర్షపు నీరు రాకుండా కొన్ని చోట్ల టార్పాలిన్ కవర్లు ఏర్పాటు చేశారు. రోడ్లపై బురద, శకలాలను సాధ్యమైనంత త్వరగా తొలగించాలని అధికారులను జిల్లా కలెక్టర్, డీడీఎంఏ చైర్మన్ ఆదేశించారు. బాధిత ప్రజలకు అవసరమైన సహాయం చేయాలని సూచించారు.అలాగే కొండచరియలు విరిగిపడేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల వైపు వెళ్లకూడదని ప్రజలను అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా రాత్రిపూట ప్రయాణాలు మానుకోవాలని సూచించారు.

వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
శనివారం 26 సెప్టెంబర్ 2026

# సంపాదకీయం

## వికసిత భారతానికి దీన్‌దయాళ్ దారి



భారత రాజకీయ చరిత్రలో కొందరు నాయకులు వారు నిర్వహించిన పదవుల ద్వారా గుర్తుండిపోతారు. మరికొందరు తమ ఆలోచనలు, సిద్ధాంతాలు, జీవన విలువలతో తరతరాలకు మార్గదర్శకులుగా నిలుస్తారు. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ రెండో కోవకు చెందినవారు. 1916 సెప్టెంబర్ 25న జన్మించిన దీన్‌దయాళ్‌జీ చిన్ననాటి నుంచే అనేక కష్టాలను ఎదుర్కొన్నారు. జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదురైనా ఆయన ఎక్కడా కుంగిపోలేదు. కష్టాలను అధిగమిస్తూ దేశసేవే తన జీవిత ధ్యేయంగా బతికారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ద్వారా సామాజిక సేవలో ప్రవేశించారు. 1953 నుంచి 1968 వరకు జనసంఘ్‌లో వివిధ కీలక బాధ్యతలను నిర్వహిస్తూ పార్టీని దేశవ్యాప్తంగా బలోపేతం చేశారు. కేవలం సిద్ధాంతాలను పదేపదే వల్లించడం వల్ల సమాజం మారదు. వాటిని ఆచరణలో పెట్టినప్పుడే అవి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకు వస్తాయి. సంఘ్ ఏ కార్యానికి తనను నియమించిందో, దానికే సంపూర్ణం గా అంకితమై పనిచేశారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశం పాశ్చాత్య దేశాల సిద్ధాంతాలను యథాతథంగా అనుసరించకుండా భారతీయ జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయం, సమాజ స్వభావానికి అనుగుణంగా దేశాభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు. క్యాపిటలిజం, కమ్యూనిజం వంటి సిద్ధాంతాల్లోని పరిమితులను అధిగమిస్తూ, వ్యక్తి–సమాజం–ప్రకృతి–పరమాత్మ మధ్య సజీవ సమన్వయాన్ని ప్రతిపాదించిన సమగ్ర భారతీయ ఆలోచనా విధానమే ఏకాత్మ మానవతావాదం. దీన్‌దయాళ్‌జీ దృష్టిలో అభివృద్ధి అంటే కేవలం సంపద పెరగడం కాదు. మనిషి శరీరం, మనసు, బుద్ధి, ఆత్మ– అన్ని కోణాల్లో సమగ్రాభివృద్ధి చెందాలి. వ్యక్తి అభివృద్ధి కుటుంబం, సమాజం, దేశాభివృద్ధితో అనుసంధానమై ఉండాలి. ప్రకృతిని దోచుకోవడం కాదు, ప్రకృతితో సమన్వయంగా జీవించడం ఆయన ఆలోచనలో ముఖ్యమైన అంశం. అందుకే నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభం, సామాజిక అసమానతలు, ఆర్థిక అసమతుల్యతల నేపథ్యంలో ఏకాత్మ మానవతావాదం మరింత ప్రాధాన్యంగా మారింది. ఆధునిక సాంకేతికత, ఆర్థిక ప్రగతి అవసరమే. అయితే వాటితో పాటు మానవ గౌరవం, సామాజిక బాధ్యత, ప్రకృతి పరిరక్షణ, భారతీయ విలువలు కూడా ముందుకు సాగాలి. సమాజంలోని అత్యంత వెనుకబడిన వ్యక్తి అభ్యున్నతి సాధించినప్పుడే దేశాభివృద్ధి సంపూర్ణమవుతుందని దీన్‌దయాళ్‌జీ విశ్వసించారు. అందుకే 'అంత్యోదయ' ఆయన ఆలోచనా విధానంలో అత్యంత కీలకమైన భావనగా నిలిచింది. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు లభించాలి. అభివృద్ధి ఫలాలు చివరి వ్యక్తి వరకు చేరాలి. ఇదే అంత్యోదయ స్ఫూర్తి. నేడు దేశాభివృద్ధిలో పేదల సంక్షేమం, సామాజిక సాధికారత, స్వావలంబన, మౌలిక సదుపాయాల విస్తరణ, చివరి వ్యక్తికి ప్రభుత్వ ప్రయోజనాలు చేరడం వంటి అంశాలకు ప్రాధాన్యం లభించడం దీన్‌దయాళ్‌జీ ఆలోచనల సమకాలీనతను తెలియజేస్తోంది. దీన్‌దయాళ్‌జీ రాజకీయ హుందాతనానికి నిదర్శనాలైన కొన్ని సంఘటనలున్నాయి. 1967లో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ సమీకరణాలు మారుతున్న సమయంలో భిన్న సిద్ధాంతాలకు చెందిన పార్టీలతో కలిసి పనిచేశారు. కమ్యూనిస్టులతో రాజకీయ పోటీ ఉన్నా, వారిని శత్రువులుగా చూడకుండా, ఉన్నతమైన రాజకీయ సంస్కృతిని ప్రదర్శించారు. దీన్‌దయాళ్‌జీ కేవలం సిద్ధాంతకర్త మాత్రమే కాదు. వేలాది కార్యకర్తలకు మనోధైర్యం నింపిన గొప్ప నాయకుడు. విమర్శలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా, వాటినే మన బలంగా మార్చుకోవాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చేవారు. తాష్కెంట్ ఒప్పందం తరువాత జనసంఘ్ సభలో కార్యకర్తలను సముదాయించిన తీరు ఆయన నాయకత్వంలోని హుందాతనాన్ని, కార్యకర్తల పట్ల ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తుంది. నేటి రాజకీయ వాతావరణంలో చిన్న విషయాలు కూడా తీవ్ర వివాదాలకు దారితీస్తున్నాయి. కానీ దీన్‌దయాళ్‌జీ కాలంలో రాజకీయ ప్రత్యర్థితో కూడా ఒక నైతిక బాధ్యతతో వ్యవహరించే సంస్కృతి ఉండేది. ఆర్గనైజర్ పత్రికలో ఆనాటి హోం మంత్రి చవాన్‌ను ఉద్దేశించి గాడిద రూపంలో కార్టూన్ వచ్చినప్పుడు ఆ విధంగా కార్టూన్ వేయాల్సింది కాదన్నారు. పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్‌తో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. 1965లో విజయవాడలో జరిగిన భారతీయ జనసంఘ్ జాతీయ మహాసభలో ఏకాత్మ మానవతావాదం అధికారికంగా స్వీకరించిన చారిత్రక వేదికగా ఆ నగరం నిలిచింది. ఆ సిద్ధాంతం ఆవిర్భవించి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విజయవాడలో నిర్వహించే 'పునర్దర్శనం' సమ్మేళనం కేవలం ఒక కార్యక్రమం కాదు. అది ఒక ఆలోచనా పునర్విమర్శ. దేశాభివృద్ధికి నాటి తరం చేసిన ఆలోచనలను నేటి తరానికి పరిచయం చేయడం అవసరం. ఆయన జీవితం, రచనలు, ప్రసంగాలు, రాజకీయ ప్రయాణంపై మరింత లోతైన అధ్యయనం జరగాలి.

# శ్రీశైలంలో అక్టోబరు నెల దర్శనం మరియు ఆర్జితసేవలు టికెట్లు విడుదల.

- శ్రీశైల దేవస్థానం నందు అక్టోబరు నెలకు సంబంధించి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనాలు మరియు ఆర్జితసేవా టికెట్లు విడుదల
- ఏ.పి.టి.ఎస్ వారి వెబ్‌సైట్ www.tms.ap.gov.in ద్వారా కూడా టికెట్లు పొందే సదుపాయం .
- రాష్ట్ర ప్రభుత్వ మనమిత్ర వాట్సప్ ద్వారా టికెట్లు పొందే అవకాశం
- టికెట్ల లభ్యతను బట్టి ఒక గంట ముందువరకు కూడా ఆర్జితసేవా టికెట్లు పొందే ఏర్పాటు

శ్రీశైల దేవస్థానం సెప్టెంబర్ 25 వార్త సాక్ష్యం

అక్టోబరు మాసానికి సంబంధించి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్ర, అతిశీఘ్రదర్శనం మరియు ఆర్జితసేవాటికెట్లను ఈ రోజు విడుదల చేసినట్లు ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు తెలిపారు. భక్తులు సులభంగా ఆయా టికెట్లు పొందేందుకు వీలుగా 80శాతం టికెట్లను రాష్ట్ర ప్రభుత్వ మనమిత్ర వాట్సప్ ద్వారా పొందే అవకాశం కల్పించడం జరిగిందని వారు తెలిపారు. మిగిలిన 20 శాతం టికెట్లను ఏ.పి.టి.ఎస్ వారి వెబ్‌సైట్ www.tms.ap.gov.in ద్వారా పొందవచ్చునని అన్నారు. అలాగే పరోక్షసేవా టికెట్లను కేవలం మనమిత్ర వాట్సప్ ద్వారా మాత్రమే పొందవచ్చునని తెలిపారు. ఆయా సేవలను సులభతరంగా అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ నెంబరును 9552300009 అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. శ్రీశైలదేవస్థానం నందలి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్ర దర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్లను పొందవచ్చునని తెలియజేశారు. అదేవిధంగా శ్రీస్వామివారి ఆర్జిత గర్భాలయఅభిషేకం, ఆర్జితసామూహిక అభిషేకం, కుంకుమార్చన, గణపతిహోమం, రుద్రహోమం, మహామృత్యుంజయ హోమం, చండీహోమం, కల్యాణోత్సవం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం మొదలైన ఆయా 14 రకాల ఆర్జితసేవలకు సంబంధించిన సేవా టికెట్లను విడుదల చేయడం జరిగిందన్నారు. తదుపరి వారాంతపు రోజులు, సెలవురోజులు మరియు సోమవారం, ఇతర పర్వదినాలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ రోజులలో ముందస్తు టికెట్లు దొరకని భక్తులు టికెట్ అందుబాటులో ఉండే మంగళ, బుధ, గురు, శుక్రవారాలలో ఆయా టికెట్లను పొందవచ్చునని వారు సూచించారు. ఆయా సేవాటికెట్లు పొందినవారు విధిగా మనమిత్ర లేదా ఆన్‌లైన్ ద్వారా పొందిన టికెట్ కాపీని (హార్డుకాపీ) మరియు ఆధార్ కార్డు ఒరిజినల్ లేదా జిరాక్స్ కాపీని తప్పని సరిగా తెచ్చుకోవలసివుంటుందన్నారు. ఆయా



సేవాటికెట్లను స్కానింగ్ జరిపి సంబంధిత టికెట్లను ఒరిజినల్ ఆధార్ గుర్తింపు కార్డుతో సరిచూసిన తదుపరే భక్తులను ఆయా ఆర్జిత సేవలకు అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తుల కోరిక మేరకు మరియు భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా ఆర్జితసేవల ప్రారంభ సమయానికంటే ఒక గంట ముందు వరకు కూడా అందుబాటును బట్టి భక్తులు మనమిత్ర మరియు ఆన్‌లైన్‌లో టికెట్లను పొందే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం పలుచోట్ల మనమిత్ర వాట్సాప్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఇక యథావిధిగా ప్రతీరోజు ఉదయం గం.4.30ల నుంచి సర్వదర్శనం (ఉచిత దర్శనం) ఉంటుందన్నారు. కాగా దసరా మహోత్సవాల సందర్భంగా అక్టోబరు 11 నుండి 20వ తేదీ వరకు శ్రీస్వామివారి స్పర్శదర్శనం రాత్రి వేళలో పూర్తిగా నిలుపుదల చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ దసరా ఉత్సవ రోజులలో శ్రీ అమ్మవారి ఆర్జిత కుంకుమార్చనలను కూడా ఉదయం వేళలలో మాత్రమే నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. దసరా రోజులలో సాయంకాలం మరియు రాత్రి వేళలలో ఆర్జిత కుంకుమార్చనలకు అవకాశం ఉందన్నారు. అదేవిధంగా దసరా మహోత్సవాల కారణంగా తేది : 11.10.2026 నుండి 20.10.2026 వరకు గణపతిహోమం, రుద్రహోమం, మృత్యుంజయహోమం, చండీహోమం, లక్ష కుంకుమార్చన, నవావరణ పూజ, సువర్ణపుష్పార్చన, ఉదయాస్తమానసేవ, ప్రదోషకాలసేవ, ప్రాత:కాలసేవలు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. భక్తులకు ఉత్సవ రోజులలో ఈ మార్పును గమనించవలసినదిగా అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి వారు తెలిపారు.

# అంగన్వాడి కేంద్రంలో పండగ సందడి

సెప్టెంబర్ 25: వార్త సాక్ష్యం

చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, తల్లీబిడ్డల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు అంగన్‌వాడీ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో జిల్లాలో అంగన్‌వాడీ ఉత్సవాలు నిర్వహించనున్నారు. 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా సెప్టెంబరు 25 నుంచి అక్టోబరు 7 వరకు జిల్లాలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో మూడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంగన్‌వాడీ ఉత్సవాలను కేవలం శాఖాపరమైన కార్యక్రమాలుగా కాకుండా తల్లులు, చిన్నారులు, స్థానిక ప్రజలను భాగస్వామ్యం చేసేలా నిర్వహించాలని సూచించారు. గ్రామస్థాయిలో పండుగ వాతావరణం కనిపించేలా కార్యక్రమాలను రూపొందించాలని చెప్పారు. మహిళా, శిశు సంక్షేమ శాఖతో పాటు మున్సిపల్ పరిపాలన, డీఆర్‌డీఏ, మెప్మా, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలను ప్రజల సమక్షంలో గుర్తించి అభినందించాలని సూచించారు. అంగన్‌వాడీ సేవలను వినియోగించుకుంటున్న కొంతమంది లబ్ధిదారులైన తల్లులను కూడా సన్మానించాలని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా పోషకాహారం, మాతా–శిశు ఆరోగ్యం, టీకాలు, శిశు ఎదుగుదల, చిన్నారుల సంరక్షణ,మహిళా సంక్షేమానికి సంబంధించిన ప్రభుత్వ పథకాలు, సేవలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన తెలుగు కామిక్ పుస్తకాలను వినియోగిస్తూ చిన్నారులకు కథల రూపంలో పోషకాహారం, ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని చెప్పారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనేలా ఆటలు, చిత్రలేఖనం, పాటలు, కథలు, పద్యాలు, చిన్నచిన్న సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లల అభివృద్ధికి, తల్లుల ఆరోగ్య అవగాహనకు కేంద్రాలుగా పని చేసేలా కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. గ్రామస్థాయిలో నిర్వహించే ఉత్సవాల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది భాగస్వాములు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలు



నిర్వహించి వాటి వివరాలతో నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలు, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు మరింత స్పష్టత కల్పించేందుకు చర్యలు తీసుకోనున్నారు.

# నరసరావుపేటలో అర్బన్ బ్యాంకు ప్రత్యేక సేవలు

సెప్టెంబర్ 25: వార్త సాక్ష్యం

పట్టణ ప్రజలు, పరిసర గ్రామాల ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేసేందుకు ది గుంటూరు కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ నరసరావుపేటలో ప్రత్యేక సేవలను అందించనుంది. ప్రకాశ్‌నగర్‌లోని రిజిస్టర్ ఆఫీసు సమీపంలో ఉన్న బ్యాంకు వద్ద సెప్టెంబరు 28, 29, 30 తేదీల్లో ప్రత్యేకంగా సేవలు అందుబాటులో ఉంటాయని మేనేజర్ కొండవీటి శ్రీనివాసరావు, మార్కెటింగ్ ఆఫీసర్ చేగు వెంకటేశ్వర రావు తెలిపారు. 1949లో స్థాపించబడిన గుంటూరు కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు గత 76 సంవత్సరాలు గా ఖాతాదారులకు వివిధ బ్యాంకింగ్ సేవలను అందిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతం 23 శాఖల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని వివరించారు. నరసరావుపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు బ్యాంకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పొదుపు ఖాతాలతో పాటు ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్లో ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు అందుబాటులో ఉన్నాయని మేనేజర్ తెలిపారు. సీనియర్ సిటిజన్లకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై గరిష్ఠంగా 8.50 శాతం, ఇతర ఖాతా దారులకు 8 శాతం వరకు వార్షిక వడ్డీ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వివిధ కాలపరిమితులకు అనుగుణంగా డిపాజిట్ పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పలు రకాలరుణ సదుపాయాలు అందిస్తున్నట్లు మార్కెటింగ్ ఆఫీసర్ చేగు వెంకటేశ్వరరావు వివరించారు. గృహ రుణాలు, బంగారు రుణాలు, మార్టిగేజ్ రుణాలు, విద్యా రుణాలు, వాహన రుణాలతో పాటు ఇతర అవసరాలకు రుణ సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు 12 శాతం, జాయింట్ లైబిలిటీ గ్రూపులకు 16 శాతం వార్షిక వడ్డీ రేటుతో రుణ సదుపాయాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బంగారు ఆభరణాలపై రుణం, ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయాలు కూడా అందు బాటులో ఉన్నాయని తెలిపారు.



ఖాతాదారుల విలువైన వస్తువుల భద్రత కోసం వివిధ పరిమాణాల్లో ఆధునిక లాకర్ సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. లాకర్ పరిమాణాన్ని బట్టి వార్షిక అద్దె, సెక్యూరిటీ డిపాజిట్ విధానం ఉంటుందని వివరిం చారు. డిజిటల్ బ్యాంకింగ్‌కు కూడా ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఏపీబీఎస్, ఆర్‌టీజీఎస్, ఎన్‌ఈఎఫ్‌టీ, ఏదైనా శాఖలో బ్యాంకింగ్ సేవలు, డీడీ, పే ఆర్డర్, సీటీఎస్ క్లియరింగ్, పాజిటివ్ పే, యూపీఐ, ఎన్‌ఏసీహెచ్, 24 గంటల ఏటీఎం, ఐఎంపీఎస్, మొబైల్ బ్యాంకింగ్,క్యూఆర్ కోడ్ స్కానర్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నరసరావుపేట పట్టణం, పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మేనేజర్ కొండవీటి శ్రీనివాసరావు, మార్కెటింగ్ ఆఫీసర్ చేగు వెంకటేశ్వరరావు కోరారు. పూర్తి వివరాలకు 92464 53348,7997623332 నంబర్లలో సంప్రదిం చాలని సూచించారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# పునరావాస కాలనీ సమస్యల పై జేసీతో న్యాయవాది కోడి మోహన్ రావు

మార్కాపురం, సెప్టెంబర్ 25: వార్త సాక్ష్యం

వెలుగొండ ప్రాజెక్టు పునరావాస కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు న్యాయవాది కోడి మోహన్ రావు మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ)ను కలిసి సమస్యలను వివరించారు. పునరావాస కాలనీలలో మౌలిక వసతుల కొరత, నివాస సౌకర్యాలు, తాగునీరు, రహదారులు, విద్యుత్, డ్రైనేజీ తదితర సమస్యలతో నిర్వాసితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను జేసీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో కాలనీల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతున్న నేపథ్యంలో అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. వెలుగొండ ప్రాజెక్టు కారణంగా తమ స్వగ్రామాలను వదిలి పునరావాస కాలనీలకు తరలివచ్చిన నిర్వాసితులకు ప్రభుత్వం కల్పించాల్సిన పునరావాస సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కోడి మోహన్ రావు కోరారు. నిర్వాసితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. "పునరావాసం అంటే కేవలం ఇళ్లు కేటాయించడం మాత్రమే కాదు.. నిర్వాసితులకు గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి" అని కోడి మోహన్ రావు



అన్నారు. పునరావాస కాలనీల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నిర్వాసితులు కోరుతున్నారు.

# గోమాత సంరక్షణకు ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి

- గోమాతను జాతీయ స్థాయిలో గుర్తించాలి: సఫారే గోవిందరాజులు
- భారతీయ సంస్కృతి, వ్యవసాయంలో గోమాతకు విశిష్ట స్థానం
- గోమాత ప్రాముఖ్యతను ప్రజల్లో విస్తృతంగా చాటాలి గుజ్జుల గౌరీశ్వర నాయుడు

కర్నూలు సెప్టెంబర్ 25 వార్త సాక్ష్యం

నందికొట్కూరు పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని ఆయన స్వగృహంలో గోమాత సంరక్షణ, గోమాతకు జాతీయ స్థాయిలో గుర్తింపు, తెలుగు రాష్ట్రాల్లో గోమాతను రాజమాతగా గుర్తించడం తదితర అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కర్నూలు వాస్తవ్యులు, గోమాత సంరక్షణ సంకల్ప దీక్షపరుడు సఫారే గోవిందరాజులు విశిష్ట అతిథిగా, 'స్మరణ న్యూస్' పత్రిక న్యూస్ రిపోర్టర్ పీట్ల రవి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సఫారే గోవిందరాజులు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ జీవన విధానంలో గోమాతకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. గోమాత సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. గోసంరక్షణకు సంబంధించిన ప్రజలలో అవగాహన పెంచడంతో పాటు, గోమాతలను సంరక్షించే సంస్థలు, వ్యక్తులకు అవసరమైన సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



గుజ్జుల గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ భారతదేశ ఆచార, సంప్రదాయాలు, వ్యవసాయ ఆధారిత జీవన విధానంలో గోమాతకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. పశుసంపదను పరిరక్షించడం ద్వారా రైతులకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు అనేక విధాలుగా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. గోమాత సంరక్షణ పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే నందికొట్కూరు పట్టణంలోని మిడుతూరు రోడ్డులో అల్వాల కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణ కేంద్రం ద్వారా గోసేవకు సహకరించేందుకు ఆసక్తి ఉన్న రైతులకు, అవసరమైన వారికి ఉచితంగా ఆవులను అందించే కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. అదేవిధంగా నందికొట్కూరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఆవు పాలు, ఆవు



పేడను ఉచితంగా అందించే కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోమాత సంరక్షణకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని, గోసంరక్షణ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని సమావేశంలో పాల్గొన్న వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు. నితీష్ మెడికల్ స్టోర్ అధినేత మాలే రాజేష్, షీలా షోరూం యజమాని రవి, పీ. మార్ట్ యజమాని యశ్వంత్, ఫేమస్ ఆప్టికల్స్ ప్రొప్రైటర్ పార్థసారథి, విశ్వనాథం, శేషయ్య, బచ్చు శ్రీనివాసులు, పురుగు మందుల దుకాణాల సహాయకులు హరికృష్ణ, మధుమోహన్ చౌదరి, ప్రముఖ ఆర్టిస్ట్ తిరుమల, నందికొట్కూరు మిడుతూరు రోడ్డులోని గోసంరక్షణ శాల నిర్వాహకులు అల్వాల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందుత్వమే ఈ దేశానికి అస్తిత్వం - భారతీయతకు మూలం సనాతన ధర్మం





- డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే

నంద్యాల సెప్టెంబర్ 25 వార్త సాక్ష్యం

భారతదేశం అంటే కేవలం ఒక భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదు, ఒక చైతన్యం, ఒక సంస్కృతి, ఒక జీవన విధానం. ఆ జీవన విధానమే హిందుత్వం. హిందుత్వం ఏ మతానికి వ్యతిరేకం కాదు, అది సర్వ మతాలను, సర్వ జీవులను సమభావంతో చూసే విశాలమైన, సనాతనమైన జీవన మార్గమని, హిందుత్వం - ఈ దేశపు పండుగలు, సంప్రదాయాలు, కళలు, వేదాలు, ఉపనిషత్తులు, రామాయణ, భారత, భాగవతాలు అన్నీ హిందుత్వంలో భాగమేనని, ఈ దేశ ఆత్మను, అస్తిత్వాన్ని కాపాడుతున్నది హిందుత్వమేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో కోవెలకుంట్ల మండలం, బిజినవేముల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకటసుబ్బయ్య, టి. వెంకటసుబ్బయ్య, జానకమ్మ, సత్యవతమ్మ, పార్వతమ్మ, శిరీష, సుబ్బలక్ష్మమ్మ, లక్ష్మీదేవి, రాధ, భారతీ, సుధామణి, మౌనిక, శ్రీనిత్య, వాణి,అనురాధతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ప్రాంతంలో మద్యం దుకాణాల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

- ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ ఇరిగెల మోహన్ రెడ్డి

ఆత్మకూరు సెప్టెంబర్ 25 వార్త సాక్ష్యం

లిక్కర్ పాలసీలో భాగంగా మిగిలిపోయిన మద్యం దుకాణాల ఎంపిక కోసం గెజెట్ నోటిఫికేషన్ విడుదలైనట్లు నంద్యాల జిల్లా, ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఎక్సైజ్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అప్లికేషన్ల స్వీకరణ సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 01 వ తేదీ రాత్రి 12:00 గంటల వరకు అప్లికేషన్లు స్వీకరిస్తారని షాపుల వివరాలు ఆత్మకూరు సర్కిల్ పరిధిలో మొత్తం 16 షాపులకు గాను 9 షాపులు రెన్యూవల్ అయ్యాయి. మిగిలిన 7 షాపులకు ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో 4, రూరల్‌లో 2, కొత్తపల్లి మండలంలో 1 నోటిఫికేషన్ ఇచ్చారు. దరఖాస్తు విధానం ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా అప్లికేషన్ పెట్టుకోవచ్చు. సహాయం కోసం స్టేషన్‌లో 24 గంటల సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. రుసుము ప్రతి అప్లికేషన్‌కు నాన్-రిఫండబుల్ రుసుము 3,00000 (మూడు లక్షల రూపాయలు) ఉంటుంది. లక్కీ డ్రా ద్వారా అక్టోబర్ 05వ తేదీన నంద్యాల కలెక్టరేట్ స్థలంలో ఉదయం 8:00గంటల నుంచి జిల్లా కలెక్టర్




ఆధ్వర్యంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించబడుతుందని తెలియజేసారు.

# చౌడేశ్వరి మాత కు ఘనంగా బోనాల సమర్పణ.



వార్త సాక్ష్యం సెప్టెంబర్ 25 వెలుగోడు :

వెలుగోడు మండల కేంద్రంలో కొలువై ఉన్న గ్రామ దేవత శ్రీ చౌడేశ్వరి మాత అమ్మవారికి శుక్రవారం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. పట్టణంలోని ద్వారకా నగర్ నుంచి అలంకరించిన బోనములను నెత్తిపై పెట్టుకుని వాయిద్యాలతో నృత్యం చేస్తూ సందడిగా ఊరేగింపుగా చౌడేశ్వరి మాత దేవాలయం కు చేరుకున్నారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని మహిళా భక్తులు కొత్త కుండలలో పొంగలి, పులిహోర వండి, కుండలపై పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించి తలపై బోనాలతో డోలు వాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ గ్రామ సుభిక్షం కోసం, పంటలు, పశువులు, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారిని వేడుకుంటూ ప్రతి ఏటా బోనాల జాతర నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మకూరులో అంగన్వాడీ టీచర్ల సేవలకు మోమిన్ షబానా అభినందనలు



ఆత్మకూరు, సెప్టెంబర్ 25 వార్త సాక్ష్యం



పట్టణంలోని అంగన్వాడీ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 25 ఏళ్లుగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు,గర్భిణులు, బాలింతలకు సేవలందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. శుక్రవారం పట్టణంలోని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు,బ్లాక్ -1 శ్రీశైలం నియోజకవర్గ ఇన్‌చార్జి మోమిన్ షబానా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంగన్వాడీ కార్యకర్తల సేవలను ఆమె అభినందించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధిలో అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సేవలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. 25 ఏళ్లుగా నిరంతరం సేవలందిస్తున్న అంగన్వాడీ అక్కలను ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి కేజీబీవీ విద్యార్థిని మృతి పై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి

- భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)

కొత్తపల్లి సెప్టెంబర్ 25 వార్త సాక్ష్యం




కేజీబీవీలో విద్యార్థిని భవ్య మృతి ఘటన పై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఎస్ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ఆర్.నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు కే.దినేష్ కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థిని మృతిపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కోరారు. గతంలో ఇదే కేజీబీవీలో విద్యార్థినులు ఆత్మహత్యలకు ప్రయత్నించిన ఘటనలు జరిగినప్పటికీ, విద్యార్థినుల భద్రతకు సంబంధించి విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే విద్యార్థిని భవ్య మృతి చెందిందని ఆరోపించారు.విద్యార్థిని భవ్య పోస్టుమార్టం రిపోర్టులో ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు గురికాకుండా వాస్తవాలను నమోదు చేయాలని, పోస్టుమార్టం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం రూ. 25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కేజీబీవీల్లో విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో,ఆత్మకూరు మండల కార్యదర్శి సాయికుమార్, తరుణ్ లు పాల్గొన్నారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A9153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



## చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలి

- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



ఆత్మకూరు సెప్టెంబర్ 25 వార్త సాక్ష్యం

శ్రీశైలం నియోజకవర్గ క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తానని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఈనెల 28 వ తేదీ గోవా పట్టణంలో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు క్రీడా కిట్లు పంపిణీ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎన్టీఆర్ కేవీకే స్టేడియం లో శిక్షణ తీసుకొని జాతీయస్థాయి లో పాల్గొనే క్రీడాకారులను అభినందించారు.గోవా లో కబడ్డీ క్రీడలో పాల్గొని మంచి ప్రతిభ చూపించి నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని తెలిపారు. స్టేడియంలో క్రీడాకారులకు తనవంతు సహాకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. స్టేడియంలో క్రీడాకారులకు శిక్షకులచే మెలకువలు నేర్పి మంచి ఫలితాలు సాధించేలా చేస్తున్నా స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ను అభినందించారు. క్రీడాకారులకు జిల్లాస్తాయి నుంచి అంతర్జాతీయ స్తాయి లో పాల్గొనేలా అందరూ కష్టపడాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం క్రీడాకారుల టీషర్ట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూరు కెవికె స్టేడియం ఇన్చార్జ్ జునైద్ భాషా, ఆత్మకూర్ వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ రైల్వే కృష్ణ, ఖోఖో శిక్షకులు మహబూబ్,కబడ్డీ శిక్షకులు సతీష్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## కొట్టాల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు నూలి పురుగుల మందులు పంపిణీ

- వైద్యాధికారి డాక్టర్ గోపాల్ నాయక్



ఆత్మకూరు సెప్టెంబర్ 25 వార్త సాక్ష్యం

మండల పరిధిలోని కొట్టాల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గోపాల్ నాయక్ ఆదేశాలతో ఆరోగ్యశాఖ కార్యకర్తల ఆధ్వర్యంలో ముందు గా కురుకుంద గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు రక్తహీనత గురించి వివరించి ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్ర యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ ఆరోగ్య కార్యకర్త మల్లికాబాయి ఆరోగ్య కార్యకర్తలు రత్నమ్మ, విశ్వనాథ్, ఆశా కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు శ్రీశైలంలో గిరిప్రదక్షిణ

శ్రీశైలం దేవస్థానం సెప్టెంబర్ 25 వార్తా సాక్ష్యం

శ్రీశైల దేవస్థానంలో నేడు పౌర్ణమి సందర్భంగా శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని దేవస్థానం నిర్వహించ నున్నది. సాయంత్రం శ్రీస్వామి అమ్మవార్ల మహామంగళ హారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభ వుతుంది. ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగా ధర మండపం, అంకాళమ్మ ఆలయం, నంది మండపం, బయలు వీరభద్ర స్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారి పైకి చేరుకుంటుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతి మఠాల మీదుగా రుద్రవనం లోకి చేరుకుంటుంది. రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది. శ్రీశైలక్షేత్రములోని ప్రాచీన మఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింప జేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధం గా క్షేత్రాన్ని ఆధ్యాత్మికం గా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణ ను నిర్వహించడం జరుగుతోంది. ఇల కైలాసంగా ప్రసిద్ధమైన శ్రీశైల మహాక్షేత్రములో గిరిప్రదక్షిణ చేయడం ఎంతో ఫలప్రదం. కావున యాత్రికులు మరియు స్థానికులు ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమములో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

## గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - 'రాయలసీమ రైజింగ్'తో అభివృద్ధికి నూతన దిశ

- ఉద్యాన, వ్యవసాయ, నీటిపారుదల రంగాల సమన్వయంతో సమగ్ర అభివృద్ధి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ
- నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య

జూపాడుబంగ్లా సెప్టెంబర్ 25 వార్త సాక్ష్యం





రాయలసీమ ప్రాంతంలో వ్యవసాయ, ఉద్యాన, నీటిపారుదల రంగాలను సమన్వయంతో అభివృద్ధి చేసి రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్" కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. శుక్రవారం జూపాడు బంగ్లా మండల కేంద్రంలో "వన్ మంత్ - ఫోర్ విజిట్స్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం, నంది కొట్కూరు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను ఎమ్మెల్యేకు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రాంతంలోని వ్యవసాయ, ఉద్యాన,నీటిపారుదల, రహదారి తదితర రంగాల అభివృద్ధిపై సమగ్రంగా సమీక్షిస్తున్నారని తెలిపారు.రాయలసీమలోని ఎనిమిది జిల్లాల అభివృద్ధి కి కొత్త దిశను నిర్దేశించేలా "రాయలసీమ రైజింగ్" కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు.

**గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ**

రాయలసీమలో విస్తృతంగా సాగు చేస్తున్న ఉద్యాన పంటలను అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేసి రైతులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు, అధిక ఆదాయం కల్పించడమే గ్లోబల్ హార్టికల్చర్ హబ్ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. మదనపల్లెలో గ్లోబల్ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ హబ్‌ను ప్రారంభించ నున్నట్లు, దీనికి "రాయలసీమ రైజింగ్" అనే నినాదాన్ని రూపొందించినట్లు చెప్పారు. రాయలసీమ అభివృద్ధి కోసం ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులను సమీకరించడంతో పాటు ఉద్యాన, నీటిపారుదల, రహదారి మౌలిక వసతుల పై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.

**నంద్యాల జిల్లాలో ఉద్యాన సాగు విస్తరణకు ప్రణాళిక**

ప్రస్తుతం నంద్యాల జిల్లాలో సుమారు 40 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లాను 15 క్లస్టర్లుగా విభజించి, మూడు దశల్లో ఉద్యాన రంగ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. రానున్న కాలంలో ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచి, రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచేలా సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. తక్కువ ఆదాయం ఉన్న మండలాల్లో ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ అధిక ఆదాయ పంటలను ప్రోత్సహించి స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.

**డోన్ ప్రాంతంలో ఉద్యాన పంటలకు ప్రత్యేక ప్రాధాన్యత**

డోన్ ప్రాంతంలో వివిధ రకాల ఉద్యాన పంటలు సాగవుతున్నాయని, భూమి స్వభావం ప్రతికూలంగా ఉన్నప్పటికీ రైతులు ఉద్యాన పంటల ద్వారా మంచి ఆదాయాన్ని సాధిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని రైతుల అనుభవాలను ఇతర ప్రాంతాలకు విస్తరించేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

**ప్రతి స్థాయి అధికారి భాగస్వామ్యంతోనే 'రాయలసీమ రైజింగ్' విజయవంతం**

రాయలసీమ రైజింగ్" కార్యక్రమం విజయవంతం కావాలంటే గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు, సిబ్బంది, రైతులు, ప్రజలు సమన్వయం తో పనిచేయాలని ఎమ్మెల్యే కలెక్టర్ అన్నారు. ఉద్యాన, వ్యవసాయ శాఖలు పరస్పర సమన్వయంతో కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. రైతుల పొలాల్లో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు, సాగు విధానాలు, ఉద్యాన పంటల అభివృద్ధికి సంబంధించిన కార్యకలాపాలను వీడియో రూపంలో చిత్రీకరించి, వాటిని సంబంధిత వేదికలకు ట్యాగ్ చేసి పంపాలని అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ ఆదేశించారు.

**తలసరి ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టి**

నియోజకవర్గాల వారీగా,మండలాల వారీగా తలసరి ఆదాయంలో ఉన్న వ్యత్యాసాలను గుర్తించి, తక్కువ తలసరి ఆదాయం ఉన్న మండలాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉద్యాన, ఆయిల్‌పామ్ తదితర అధిక ఆదాయ పంటల ద్వారా వ్యవసాయ ఆధారిత ఆర్థిక కార్యకలాపాలను పెంచి, ఆయా మండలాల స్థూల దేశీయోత్పత్తి,తలసరి ఆదాయాన్ని పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

**నందికొట్కూరు ప్రాజెక్టు డీపీఆర్ పూర్తి**

నందికొట్కూరు ప్రాంతానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టు డీపీఆర్ పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే సమక్షంలో తదుపరి ప్రక్రియను పూర్తి చేసి, ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడతామన్నారు."గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్" కార్యక్రమం ద్వారా రాయలసీమలోని ఉద్యాన, వ్యవసాయ రంగాలకు కొత్త అవకాశాలు కల్పించడంతో పాటు రైతుల ఆదాయం పెంపు, మార్కెటింగ్ సౌకర్యాల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని కలెక్టర్ తెలిపారు.

## ఆత్మకూరు పురపాలక సంఘం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

- రూ "4 కోట్లతో నూతన కార్యాలయానికి నిధులు మంజూరు
- కూటమి ప్రభుత్వంలో శాశ్వత పనులు చేపట్టడమే ఆశయం
- శ్రీశైలం నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా
- శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఆత్మకూరు సెప్టెంబర్ 25 వార్త సాక్ష్యం







ఆత్మకూరు పురపాలక సంఘం నూతన భవన నిర్మాణానికి, రూ "4 కోట్ల రూపాయలతో శ్రీశైల నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శుక్రవారం పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ఆవరణంలోని ఇరిగేషన్ కార్యాలయం వద్ద పురపాలక కార్యాలయానికి భూమి పూజ చేశారు ముందుగా ఎమ్మెల్యేను మున్సిపల్ కమిషనర్ బేబీ మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు అనంతరం శ్రీశైల నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల పాలనలో రూ.200 కోట్లతో ఆత్మకూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు త్రాగు నీరు, రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టం అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్తాం, అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో ప్రజలను గాలికి వదిలేసి, ఒక్క పని కూడా చెయ్యని వైసీపీ నేతలు ఏ మొఖం పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేస్తారన్నారు.రెండేళ్లలో పనులు పూర్తి చేసి ఆత్మకూరు మున్సిపాలిటీలో 10వేల గృహాలకు త్రాగునీరు అందిస్తాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్ పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, టిడిపి సీనియర్ రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుడు పఠాన్ నాగూర్ ఖాన్, మండల అధ్యక్షుడు ఆర్. రవీంద్ర బాబు, మండల సీనియర్ నాయకులు శివ ప్రసాద్ రెడ్డి, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## చెరకకాలని అంగన్వాడి కేంద్రంలో.. పోషక ఆహార వారోత్సవాలు

- గర్భవతులు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవడంతో బిడ్డ సురక్షితం
- చరక కాలనీ అంగన్వాడి టీచర్ ఎస్.కె షరీఫా

ఆత్మకూరు సెప్టెంబర్ 25 వార్త సాక్ష్యం







అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్న పిల్లల ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని కోటేశ్వరి ఆదేశాలతో శుక్రవారం మండల పరిధిలోని కరివేన గ్రామ పంచాయతీ మజారా గ్రామమైన చెరక కాలనీలో అంగన్వాడి టీచర్ ఎస్.కె, షరీఫా ఆధ్వర్యంలో జాతీయ పోషణ ఆహార మాసోత్సవ కార్యక్రమం అంగన్వాడి కేంద్రాంలో పెద్ద ఎత్తున నిర్వహించారు ముందుగా గర్భవతులకు బాలింతలకు, శ్రీమంతం నిర్వహించి బాలకిషోరం కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అంగన్వాడీ టీచర్ ఎస్.కే షరీఫా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందిస్తున్న చిన్న పిల్లలకు ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. పిల్లలకు అన్నం పెట్టేముందు నిర్వాహకులు చేతులు శుభ్రంగా కడుక్కొని పిల్లల చేతులను కూడా శుభ్రం గా కడిగి ఆహారం ఇవ్వాలి అన్నారు. మంచి పౌష్టికాహారం తీసు కోవడం వల్ల మహిళలతో పాటు చిన్నారులు కూడా ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అంగన్వాడి కేంద్రాలకు సాధ్యం అన్నారు. తాజాగా వేడిగా వండిన ఆహారాన్ని పిల్లలకు ఇవ్వాలి అన్నారు. వంటలు చేస్తున్న సమయంలో వంటగది శుభ్రం చేసుకుని తాజా కూరగాయలతో పాటు కూరగాయలు కడిగి వంటలు చేయాలి అన్నారు. అలాగే మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మహిళలకు వివరించారు. కార్యక్రమం లో అంగన్వాడి కార్యకర్త విజయమ్మ, ఆశా కార్యకర్త దానమ్మ, బాలింతలు గర్భవతి మహిళలు, చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు పురపాలక సంఘంని రూ.140 కోట్ల త్రాగునీరు సమస్యకు శాశ్వత పరిష్కారం









- భూమి పూజ చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం
- సిద్ధాపురం చెరువు పనులకు శాశ్వత పరిష్కారం.. మరో 5,500 ఎకరాలకు సాగునీరు
- రెండేళ్లలో నియోజకవర్గానికి రూ.750 కోట్ల నిధులు తీసుకొని వచ్చా
- శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం
- శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఆత్మకూరు సెప్టెంబర్ 25, వార్త సాక్ష్యం

ఆత్మకూరు పట్టణ ప్రజలకు శాశ్వత పరిష్కార అభివృద్ధి పనులు చేపట్టే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు ముందుకు వెళ్తూ ఉందని ఎన్నో దశాబ్దాల నుంచి పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న మంచినీటి సౌకర్యాలు కల్పిస్తూ నూతన సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలతో నూతన అధ్యాయంతో అభివృద్ధి దిశగా శ్రీశైలం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. నియోజక వర్గంలో తాగునీరు సాగునీరు రహదారులు డ్రైనేజీ ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆత్మకూరు మున్సిపాలిటీలో రూ.140కోట్లతో చేపట్టనున్న సమగ్ర తాగునీటి సరఫరా అభివృద్ధి పథకానికి శుక్రవారం ఎమ్మెల్యే ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులు ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఆత్మకూరు మున్సిపాలిటీలోని సుమారు 10 వేల గృహాలకు తాగునీరు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. రెండేళ్లలో పనులు పూర్తి చేసి పట్టణ ప్రజలకు శాశ్వతంగా తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సిద్ధాపురం చెరువు పనులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మరో 5,500 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని రైతులకు సాగునీటి భరోసా కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.తాను 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యేగా టీడీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో శ్రీశైలం నియోజకవర్గానికి రూ.1,700 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో రెండోసారి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కేవలం రెండేళ్లలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ.750 కోట్ల నిధులు తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే బుడ్డా ప్రశ్నించారు. అభివృద్ధి పనులు చేపట్టకుండా ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ ప్రాతిపదికన ప్రజలను ఓట్లు అడుగుతారని విమర్శించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్తామని తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడంతో పాటు ప్రతిప్రాంతానికి మౌలిక వసతులు కల్పించడం రైతులకు సాగునీరు పట్టణ ప్రజలకు తాగునీరు అందించడంతోపాటు ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తామని నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖరరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి పటాన్ నాగూరు ఖాన్,శ్రీశైలం నియోజకవర్గం బిజెపి మోర్చా నాయకురాలు మోమిన్ పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి, అబ్దుల్లా పురం భాష, ఆత్మకూరు మండల టిడిపి సీనియర్ నాయకులు శివ ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఆర్. రవీంద్రబాబు, ఆత్మకూరు సింగిల్ విండోచైర్మన్ ఏ షాబుద్దీన్, మోమిన్ షాబానా, ఎన్.సి.సి సంస్థ హైదరాబాద్ ప్రతినిధులు, ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ ఎస్.బేబీ,మండల తహసిల్దార్ రత్న రాధిక తో పాటు వివిధ శాఖల అధికారులు మరియు కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాములపాడులో వీఆర్ఏల సమ్మెకు మద్దతు

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.షేక్షాఅలి, ఎంపి.మద్దిలేటి

పాములపాడు సెప్టెంబర్ 25 వార్త సాక్ష్యం

పాములపాడు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర పదవరోజు జరుగుతున్న వీఆర్ఏల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏఐసీసీ సభ్యులు లక్ష్మీనరసింహ యాదవ్, నంది కొట్కూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తేనే నాగరాజు ల అదేశాల మేరకు మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలి, నంద్యాల జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు ఎంపీ. మదిలేటి లు మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పాములపాడు మండల అధ్యక్షులు సయ్యద్. షేక్షాఅలీ మాట్లాడుతూ గ్రామ సేవకులు గత పది రోజులుగా సమ్మె చేస్తున్న పట్టించుకోవడం లేని కూటమి ప్రభుత్వం, గత ఎనిమిది సంవత్సరాలనుండి వారి జీతం కేవలం 10,500/-ఉంది. వీఆర్ఏ లు చాలి చాలాని తమ జీవితాలను పెరిగిన గ్యాస్, పెట్రోల్, నిత్యావసర ధరలు ఆకాశం ఉన్నాయి కానీ మాజీతం ఇంకా పెరగడం లేదు గ్రామం లో ఎవరు చని పోయిన దగ్గర నుండి పొలం కొలతలు వరకు, వీఆర్వో కు రీసర్వే, గొలుసు దగ్గర నుండి రైతుల సమస్య వరకు పని భారం పెరిగిందన్నారు. అదే విదంగా జీతం కూడా 26000/-పెంచాలని డిఏలను ఇవ్వాలని అన్నారు. ఆ సమ్మెలో నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ఎంపీ.మద్దిలేటి మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మద్దిలేటి మాట్లాడుతూ వీఆర్ఏల శ్రమను గుర్తించి ప్రభుత్వం వారికి తగిన న్యాయం చేయాలని గౌరవ వేతనం 10,500/- ఇవ్వటం అనేది సిగ్గుచేటుతన మని చెప్పారు. 26 వేలకు పైనే జీతాన్ని పెంచాలని, డిఏలను ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని ప్రమోషన్లను కూడా ఇవ్వాలని మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేశారు. ఒక రెవెన్యూ ఆఫీసర్ వచ్చినా కలెక్టర్ వచ్చిన, ఎమ్మార్వో కి అయితే ఏమి, ఏ అధికారి గ్రామంలోకి వచ్చిన పొలాలు, ఇల్లు, స్థలాలు చూపియాలన్నా సలహాదారుడిగా వీఆర్ఏ తలారులే అని గవర్నమెంట్ స్థలాలు, గవర్నమెంట్ భూములను రక్షణగా ఉండి కాపాడే వారు కూడా వీఆర్ఏ అని అన్నారు. అని గ్రామంలో ఎవరైనా చనిపోతే అధికారుల దృష్టికి తీసుకుపోవడం కూడా వీఆర్ఏ లు చేస్తారని, ఎలక్షన్ బూతుల దగ్గర కూడా వారు సేవలందిస్తారని, అలాంటి వారిని ప్రభుత్వం వెంటనే స్పందించి, జీతాలను పెంచాలని చాలీచాలని జీతంతో నిత్యవసర సరుకులు పెరిగి, చదువు, వైద్య విషయంలో ఇబ్బందులు ఎదుర్కో వలసిన పరిస్థితి ఏర్పడిందనీ, కావున జీతాలను పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు,నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ 10వ రోజు సమ్మెలో భాగంగా అర్ధ నగ్న ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ వీఆర్ఏ ల సంఘం పాములపాడు మండల అధ్యక్షులు సద్దల పరమేశ్వరుడు, కార్యదర్శి కె.నారాయణ, కోశాధికారి డి.మౌలాలి, ఉపాధ్యక్షులు ఆర్.చంద్రశేఖర్ నాయక్, కమిటి సభ్యులు సంగెం.చంద్రుడు, షేక్.మాబు సాహెబ్, బషీర్ అహమ్మద్, పూల రంగడు, ఎల్.వెంకటయ్య, యోగేశ్వరరావు, అహమ్మద్ హుస్సేన్, లక్ష్మీదేవి, ఆరిఫా, మౌలాలి, నారాయణ నాయక్, జన్ను సాహెబ్, నాగన్న, మధుబాబు, పుల్లయ్య, సుబ్బరాయుడు, నాగరత్నం, చంద్రశేఖర్ నాయక్, వెంకటరమణ, పి.లక్ష్మి, వెంకటయ్య, శివశంకర్, వెంకటేశ్వర్లు, లక్ష్మీ నాయుడు, మల్లయ్య, నాగన్న, షంషీర్ భాష, పెద్ద ఈశ్వరయ్య స్వామి, పెద్ద లింగస్వామి, గోవర్ధన్, లావణ్య, పుల్లమ్మ, ముర్తుజా, లింగస్వామి, స్వామినాథం, ఎస్.బాషూ, శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొనడం జరిగింది.



## జూపాడు బంగ్లా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

- నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు వినతి -సిపిఎం

జూపాడు బంగ్లా సెప్టెంబర్ 25 వార్త సాక్ష్యం

జూపాడు బంగ్లా మండలంలోని ఫంక్షన్ హాల్ లో ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు శుక్రవారం సిపిఎం బృందం వినత పత్రం సమర్పించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎం కర్ణ శ్రీనివాసులు రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జూపాడు బంగ్లా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని బ్యాంకుల్లో రైతుల రుణాలు రద్దు చేయాలని రెండో పంటకు విత్తనాలు ఎరువులు రైతులకు సరఫరా చేయాలని కోరారు. మండలంలో నీలి పల్లి పేట సిద్దేశ్వరంపేట మరియు తత్తూరు గ్రామాలలో దళితులకు స్మశాన వాటికలు లేవని వెంటనే స్మశాన వాటికలు ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. స్వచ్ఛభారత్ కార్మికులు పనిచేసి 8 నెలలు జీతాలు పెండింగ్లో పెట్టారని వాటిని వెంటనే మంజూరు చేయాలని వివరించారు. మండలంలో పేదలకు ఇంటి స్థలం లేని వారికి మూడు గంటల ఇంటి స్థలాలు కేటాయించి పక్కా గృహాలు మంజూరు చేయాలని తెలిపారు,నందికొట్కూరు నుంచి మండ్లెమ్, తంగడంచ బైపాస్ లో పారుమంచాల చెక్పోస్ట్ వద్ద ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని అందుకు అక్కడయూటర్న్ నియమించి ప్రజలను ప్రమాదాలకు గురి కాకుండా యూటర్న్ నియమించలని వారు ఎమ్మెల్యే దృష్టికి తెలిపారు. మండలంలో దళితపేటలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని వెంటనే డ్రైనేజీ ఏర్పాటు చేసే విధంగా తగిన చర్యలు తీసుకొవాల్లని ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేశారు . విద్యుత్తు సమస్య నందికొట్కూర్ నియోజకవర్గ స్థాయిలో తీవ్రంగా ఉన్నదని నిబంధనలకు విరుద్ధంగా స్తంభాలు వేశారని వేసిన స్తంభాలు ఒరిగి తీగలు కిందికి వాలడముతో రైతుల పశువులు చనిపోతున్నాయని వీటిపై కమిటీ వేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారిని కోరారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఈ సమస్యలు జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో తో మాట్లాడి పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పరుపు పారుకు భాషా. స్వచ్ఛభారత్ కార్మికులు సుంకన్న సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైల దేవస్థానానికి బంగారు హారాన్ని సమర్పించిన భక్తుడు



శ్రీశైలం దేవస్థానం సెప్టెంబర్ 25 వార్తా సాక్ష్యం



శ్రీశైల దేవస్థానంలో ఈ రోజు పి.సంతోష్కుమార్, హైదరాబాదు వారు 28 లక్ష్మీకాసులతో కూడిన బంగారు హారాన్ని దేవస్థానమునకు సమర్పిం చారు. ఈ హారం బరువు 19 గ్రాములు. ఈ బంగారు హారాన్ని దాత కార్యాలయములో కార్యనిర్వహణాధి కారి శ్రీ యం.శ్రీనివాసరావు వారికి అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వ చనముతో పాటు శ్రీస్వామి అమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేయబడ్డాయి.

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు




శ్రీశైల దేవస్థానం సెప్టెంబర్ 25 వార్తా సాక్ష్యం

శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధనలో) ఈ రోజు ముద్ర డాన్సు స్కూల్, కడప వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈరోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, ఏకదంతాయ, నమశ్శివాయ, అఖిలాండేశ్వరి, శివతాండవం, శివాష్టకం తదితర గీతాలకు, అష్టకాలకు తదితర గీతాలకు, అష్టకాలకు లహరి, ధన్విత, జాహ్నవి, జ్యోతి, విజయశాంతి, మనిషా తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.

శ్రీస్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



సెప్టెంబర్ 25 వార్తా సాక్ష్యం

గుంటూరు జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీఎంలు భద్రపరిచిన గదుల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, గోడౌన్ తాళాలు, సీల్‌లను ఆయన పరిశీలించారు. సి.ఎం. సాయికాంత్ వర్మ ప్రస్తుతం గుంటూరు జిల్లా కలెక్టర్‌గా కొనసాగుతున్నట్లు జిల్లా అధికారిక వెబ్‌సైట్ ధృవీకరిస్తోంది. ఈవీఎంల భద్రత విషయంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గోడౌన్ పరిసరాల్లో నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, వాటి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఈవీఎంలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా, ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులకు సూచించిన కలెక్టర్.. గోడౌన్ భద్రతా ప్రమాణాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. ఎన్నికల సామగ్రి భద్రతకు సంబంధించి నిర్దేశిత నిబంధనలను పక్కాగా అమలు చేయాలని సూచించారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జె.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, తహసిల్దార్ కిరణ్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్. ఓంకార్, డా. టి. సేవకుమార్, వై. పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR

# బిజినెస్

## సమ్మె వేళ కస్టమర్లకు ఎస్‌బీఐ ఊరట.. మూడు రోజుల పాటు ఏ బ్యాంకు ఏటీఎం వాడినా చార్జీలుండవ్!

- సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె
- సమ్మె రోజుల్లో ఏటీఎం లావాదేవీల పై చార్జీలను రద్దు చేసిన ఎస్‌బీఐ
- ఏ బ్యాంకు ఏటీఎంలోనైనా కస్టమర్లు ఉచితంగా సేవలు పొందవచ్చని ప్రకటన
- డిజిటల్ సేవలు యథావిధిగా పనిచేస్తాయని, వాటిని వాడుకోవాలని సూచన



దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తమ కస్టమర్లకు ఒక శుభవార్త అందించింది. ప్రతిపాదిత బ్యాంకుల సమ్మె జరగనున్న మూడు రోజుల పాటు ఏటీఎం లావాదేవీలపై ఎలాంటి చార్జీలు వసూలు చేయబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎస్‌బీఐ ఒక ప్రకటన విడుదల చేసింది. యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) సెప్టెంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు దేశవ్యాప్తంగా మూడు రోజుల సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ సమ్మె కారణంగా వినియోగదారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఎస్‌బీఐ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. సమ్మె జరిగే ఈ మూడు రోజుల్లో ఎస్‌బీఐ కస్టమర్లు దేశంలోని ఏ బ్యాంకు ఏటీఎంలోనైనా ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా నగదు విత్‌డ్రా చేసుకోవచ్చు లేదా ఇతర లావాదేవీలు జరపవచ్చు. సమ్మె కాలంలో తమ బ్రాంచ్‌లు తెరిచే ఉంటాయని ఎస్‌బీఐ తెలిపినప్పటికీ, ఉద్యోగుల భాగస్వామ్యాన్ని బట్టి సేవలపై ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొంది. అందువల్ల, అత్యవసరమైన బ్రాంచ్ పనులను ముందుగానే పూర్తి చేసుకోవాలని ఖాతాదారులకు సూచించింది. నగదు అవసరాల కోసం ఏటీఎంలతో పాటు ఆటోమేటెడ్ డిపాజిట్ అండ్ విత్‌డ్రాయల్ మెషీన్లు (ఏడీడబ్ల్యూఎం) కూడా అందుబాటులో ఉంటాయని తెలియజేసింది. అదే సమయంలో డిజిటల్ లావాదేవీలకు ఎలాంటి ఆటంకం ఉండదని ఎస్‌బీఐ భరోసా ఇచ్చింది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, యోనో, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, ఐఎంపీఎస్, నెఫ్ట్, ఆర్టీజీఎస్ వంటి డిజిటల్ సేవలు యథావిధిగా పనిచేస్తాయని స్పష్టం చేసింది. సాధారణ చెల్లింపులు, నిధుల బదిలీ కోసం ఈ సేవలను వినియోగించుకోవాలని కోరింది. దీంతో పాటు కస్టమర్ సర్వీస్ పాయింట్లు (సీఎస్‌పీఎస్) కూడా కొన్ని రకాల సేవలను అందిస్తాయని వివరించింది. ఖాతాదారులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని తమ ఆర్థిక కార్యకలాపాలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని ఎస్‌బీఐ విజ్ఞప్తి చేసింది.

## ఏరిస్.. టాటా కొత్త సెడాన్.. ధర నిజంగా షాకే!



టాటా మోటార్స్ సెడాన్ విభాగంలో కొత్త కారును తీసుకొచ్చింది. 'టాటా ఏరిస్' పేరుతో ఈ కారును భారత మార్కెట్లో విడుదల చేసింది. ప్రారంభ ధరను రూ.5.29 లక్షలుగా నిర్ణయించింది. ఇవి ప్రారంభ ఎక్స్‌షోరూమ్ ధరలు. బుకింగ్స్ ఇప్పటికే మొదలయ్యాయి. అక్టోబర్ 11 నుంచి డెలివరీలు ప్రారంభం కానున్నాయి. 'టిగోర్'తో పోలిస్తే ఏరిస్‌లో డిజైన్, ఫీచర్ల పరంగా పలు మార్పులు చేశారు. ముందు భాగం ప్రస్తుత టియాగో తరహాలో కనిపిస్తుంది. సైడ్ ప్రొఫైల్‌లో రూఫ్‌లైన్ వెనుక భాగంతో కలిసేలా సాఫ్ట్ కర్వ్ ఇచ్చారు. వెనుక భాగంలో కొత్త టెయిల్‌ల్యాంప్స్ ఉన్నాయి. వీటిని మధ్యలో ఉన్న టాటా లోగో వరకు సాగే స్ట్రిప్‌తో కలిపారు. టెయిల్ గేట్ పై 'Aeris' పేరును ఇచ్చారు. కారు లోపల 10.25అంగుళాల ఫ్లోటింగ్ టచ్‌స్క్రీన్ ఉంది. పూర్తిగా డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, మూడు స్పోక్‌ల స్టీరింగ్ వీల్ ఉన్నాయి. ఆటోమేటిక్ వేరియంట్లలో ప్యాడిల్ షిఫ్టర్లు కూడా లభిస్తాయి. లెదరెట్ సీట్లు, సాఫ్ట్‌టచ్ మెటీరియల్స్ అందించారు. ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే, వెంటిలేటెడ్ సీట్లు, రెండు వైర్‌లెస్ ఫోన్ ఛార్జర్ల వంటి ఫీచర్లు ఉన్నాయి. భద్రత కోసం ఆరు ఎయిర్‌బ్యాగ్స్, ఈఎస్‌పీ, టీపీఎంఎస్, హిల్‌హోల్డ్ కంట్రోల్, బ్లైండ్ వ్యూ మానిటరింగ్, 360 డిగ్రీ కెమెరా, డ్యాష్‌క్యామ్ వంటి సదుపాయాలు ఇచ్చారు. ఏరిస్‌లో 1.2 లీటర్ నేచురల్లీ యాస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ ఉంది. ఇది 86 హెచ్‌పీ పవర్, 113 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఐ-సీఎన్‌జీ ఆప్షన్ కూడా ఉంది. సీఎన్‌జీ వెర్షన్‌లో ట్విన్ సిలిండర్ సెటప్ ఇచ్చారు. దీంతో 419 లీటర్ల బూట్ స్పేస్ లభిస్తుంది. మారుతి సుజుకి డిజైర్, హ్యుందాయ్ ఆరా వంటి కార్లకు ఇది పోటీగా నిలవనుంది.

## మూడు రోజుల్లో 73 శాతం జంప్.. దూసుకెళ్తున్న హీరో మోటార్స్ షేర్లు



స్టాక్ మార్కెట్‌లోకి అడుగుపెట్టిన మూడు రోజుల్లోనే హీరో మోటార్స్ షేర్ భారీ లాభాలను అందుకుంది. శుక్రవారం ట్రేడింగ్‌లో ఈ షేర్ 20 శాతం అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. బీఎస్‌ఈలో రూ.141.85 వద్ద సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేసింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.6,443.05 కోట్లకు చేరింది. హీరో మోటార్స్ షేర్లు సెప్టెంబర్ 23న దలాల్ స్ట్రీట్‌లో లిస్టయ్యాయి. ఐపీఓ ఇష్యూ ధర రూ.84 కాగా.. ఎన్‌ఎస్‌ఈలో రూ.82 వద్ద లిస్టయ్యాయి. అంటే 2.38 శాతం డిస్కౌంట్‌తో మార్కెట్‌లోకి వచ్చాయి. బీఎస్‌ఈలో రూ.82.10 వద్ద లిస్టయ్యాయి. అయితే లిస్టింగ్ తర్వాత షేర్‌కు కొనుగోళ్ల మద్దతు పెరిగింది. దీంతో లిస్టింగ్ ధరతో పోలిస్తే ఇప్పటివరకు దాదాపు 73 శాతం పెరిగింది. అమెరికా, యూరప్, భారత్, ఆసియాన్ దేశాల్లోని ఆటోమొబైల్ కంపెనీలకు అవసరమైన పవర్‌ట్రెయిన్ సొల్యూషన్స్‌ను హీరో మోటార్స్ అందిస్తోంది. కంపెనీ ఐపీఓ సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు జరిగింది. మొత్తం 6.66 రెట్లు సబ్‌స్క్రిప్షన్ వచ్చింది. ఐపీవో ద్వారా కంపెనీ రూ.1,000 కోట్లు సమీకరించింది. ఇందులో రూ.600 కోట్ల విలువైన 7.14 కోట్ల తాజా షేర్లను జారీ చేసింది. మరో రూ.400 కోట్ల విలువైన 4.76 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద ఉంచింది.

# స్పోర్ట్స్

## ములానీ స్పిన్ మాయ.. కుశాగ్ర సెంచరీ.. ఆసీస్-ఏ పై భారత్-ఏ ఘన విజయం



ఆస్ట్రేలియా-ఏతో జరిగిన తొలి నాలుగు రోజుల మ్యాచ్‌లో భారత్-ఏ జట్టు ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. పుదుచ్చేరి సీఏపీ-సీషెమ్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో 162 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ షామ్స్ ములానీ రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు పడగొట్టి, మ్యాచ్ మొత్తంలో 124 పరుగులిచ్చి 7 వికెట్లతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 363 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భాగంగా, చివరి రోజైన శుక్రవారం 55/2 ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ ప్రారంభించిన ఆస్ట్రేలియా-ఏ, భారత బౌలర్ల ధాటికి నిలవలేకపోయింది. తొలి గంటలోనే మీడియం పేసర్ అన్షుల్ కంబోజ్, ఓవర్‌నైట్ బ్యాటర్లు నాథన్ మెక్‌స్వీనీ (35), కెప్టెన్ పీటర్ హ్యాండ్స్‌కోంబ్ (16)లను ఔట్ చేసి ఆసీస్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. ఆ తర్వాత పేసర్ తుషార్ దేశ్‌పాండే వరుస బంతుల్లో జోష్ ఫిలిప్, లియామ్ స్కాట్‌లను పెవిలియన్‌కు పంపి పతనాన్ని శాసించాడు. లంచ్ సమయానికి ఆస్ట్రేలియా-ఏ 185/7 స్కోరుతో కష్టాల్లో పడింది. లంచ్ తర్వాత షామ్స్ ములానీ మిగిలిన వికెట్లను పడగొట్టాడు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో ఫెర్గస్ ఓ'నీల్ (47) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. చివరికి ఆస్ట్రేలియా-ఏ 55.1 ఓవర్లలో 200 పరుగులకు ఆలౌట్ అయింది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో 163 పరుగుల ఆధిక్యం సాధించిన భారత్-ఏ, తమ రెండో ఇన్నింగ్స్‌లో కెప్టెన్ దేవదత్ పడిక్కల్ (59) బాధ్యతాయుతమైన అర్ధశతకంతో రాణించాడు. ఓపెనర్ సాయి సుదర్శన్ (39)తో కలిసి పడిక్కల్ రెండో వికెట్‌కు 68 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. అయితే, పడిక్కల్ ఔటైన తర్వాత భారత్-ఏ అనూహ్యంగా కుప్పకూలింది. చివరి ఆరు వికెట్లను కేవలం 48 పరుగులకే కోల్పోయి 199 పరుగులకు ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో ఆకట్టుకున్న కుమార్ కుశాగ్ర (46 నాటౌట్) చివరి వరకు పోరాడాడు. తొలి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన సెంచరీతో భారత్-ఏ భారీ స్కోరుకు పునాది వేసిన కుమార్ కుశాగ్రకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. ఇరు జట్ల మధ్య రెండో మ్యాచ్ సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 2 వరకు ఇదే వేదికపై జరగనుంది. ఆ తర్వాత మూడు వన్డేల సిరీస్ కూడా జరగనుంది.

## సౌతాఫ్రికాలో వరల్డ్‌కప్.. ఫాస్ట్ బౌలర్లకు ఎలా ఉంటుందో చెప్పిన ప్రసిద్ధ్



వన్డే ప్రపంచకప్ అంటేనే ప్రత్యేక ఉత్కంఠ. అందులోనూ సౌతాఫ్రికా గడ్డపై జరిగే ప్రపంచకప్ ఫాస్ట్ బౌలర్లకు మరింత ఆసక్తికరంగా ఉంటుందని టీమిండియా పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ అన్నాడు. 2027 ప్రపంచకప్ సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియాలో జరగనుంది. 24 ఏళ్ల తర్వాత సౌతాఫ్రికాలో ప్రపంచకప్ జరగనుండటంతో ఇప్పటి నుంచే క్రికెటర్లలో ఆసక్తి పెరుగుతోంది. వన్డే ఫార్మాట్‌లో బౌలర్లకు సవాళ్లు ఎక్కువగా ఉంటాయని ప్రసిద్ధ్ చెప్పాడు. పవర్‌ప్లేలోనే కాకుండా మ్యాచ్‌లోని మూడు దశల్లోనూ బౌలింగ్ చేయాల్సి రావడం కష్టమని పేర్కొన్నాడు. కఠినమైన పరిస్థితుల్లో నిలబడగలిగిన వారికే ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నాడు. "వన్డే క్రికెట్ చాలా ఆసక్తికరం. సౌతాఫ్రికాలో ప్రపంచకప్ ఫాస్ట్ బౌలర్లకు మరింత ప్రత్యేకంగా ఉంటుంది. ప్రస్తుతం 300, 350 పరుగులు సాధారణ స్కోర్లుగా మారాయి. ప్రత్యర్థిని వీలైనంత తక్కువ పరుగులకు కట్టడి చేయడమే మా ముందున్న సవాల్. అందుకు భిన్నమైన వ్యూహాలతో బౌలింగ్ చేయాలి" అని ప్రసిద్ధ్ తెలిపాడు. వెస్టిండీస్‌తో మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్ తర్వాత భారత్.. న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడ ఐదు టీ20లు, ఐదు వన్డేలు, రెండు టెస్టులు ఆడనుంది. న్యూజిలాండ్ పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉంటాయని ప్రసిద్ధ్ చెప్పాడు. అక్కడ పేసర్ల నైపుణ్యం, ఓపికకు పరీక్ష ఎదురవుతుందని పేర్కొన్నాడు. పరిస్థితులను ముందుగా అర్థం చేసుకుని, అందుకు తగ్గట్లు బౌలింగ్ వ్యూహాలను మార్చుకోవడమే తమ లక్ష్యమని చెప్పాడు.

## క్రికెట్‌లో సంచలనం.. ఆఫ్ఘనిస్థాన్‌కు షాకిచ్చిన నేపాల్




క్రికెట్‌లో నేపాల్ జట్టు సంచలనం సృష్టించింది. కొరోగి స్పోర్ట్స్ పార్క్‌లో జరిగిన ఆసియా క్రీడల గ్రూప్-ఏ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో పటిష్ఠమైన ఆఫ్ఘనిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలింగ్, బ్యాటింగ్‌లో సమష్టిగా రాణించి ఆఫ్ఘన్ జట్టుకు షాకిచ్చింది. మొదట బౌలర్లు కట్టడి చేయగా, ఆ తర్వాత బ్యాటర్లు బాధ్యతాయుతంగా ఆడి జట్టును గెలిపించారు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్‌ను నేపాల్ స్పిన్నర్లు కుశాల్ భుర్టెల్, లలిత్ రాజ్‌బంశీ తమ స్పిన్‌తో కట్టిపడేశారు. వీరి ధాటికి ఆఫ్ఘన్ బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. భుర్టెల్ 4 వికెట్లు పడగొట్టగా, రాజ్‌బంశీ కేవలం 13 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు తీశాడు. దీంతో ఆఫ్ఘనిస్థాన్ స్వేచ్ఛగా ఆడలేకపోయింది. ఫైసల్ షినోజాదా (30), నజీబుల్లా జద్రాన్ (30) మాత్రమే కాస్త పోరాడటంతో ఆఫ్ఘన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 102 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం 103 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన నేపాల్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్లు భుర్టెల్ (0), ఆసిఫ్ షేక్ (2) త్వరగా ఔటయ్యారు. కుశాల్ మల్లా కూడా రనౌట్ కావడంతో నేపాల్ 6.3 ఓవర్లలో 31 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో సుందీప్ జోరా (34), రోహిత్ పౌడెల్ (33 నాటౌట్) బాధ్యతాయుతమైన భాగస్వామ్యం నెలకొల్పారు. వీరిద్దరూ వికెట్ల పతనాన్ని అడ్డుకొని, స్కోరు బోర్డును నెమ్మదిగా ముందుకు నడిపించారు. కీలక సమయంలో సుందీప్ జోరా రనౌట్ అయినా, కెప్టెన్ దీపేంద్ర సింగ్ ఐరీ (15)తో కలిసి రోహిత్ పౌడెల్ జట్టును విజయానికి చేరువ చేశాడు. పౌడెల్ 16, 17 ఓవర్లలో మూడు ఫోర్లు కొట్టి ఒత్తిడి తగ్గించాడు. విజయానికి ఒక్క పరుగు దూరంలో దీపేంద్ర ఔటైనా, గుల్షన్ ఝా సింగిల్ తీసి లాంఛనాన్ని పూర్తి చేశాడు.

# 'ది ప్యారడైజ్' పై మిశ్రమ స్పందన.. నాని ఏమన్నాడంటే



నాని హీరోగా నటించిన 'ది ప్యారడైజ్'కు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. కొందరు సినిమాను మెచ్చుకుంటుండగా. మరికొందరు విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో నాని స్పందించాడు. సినిమా గురించి వస్తున్న ప్రతి కామెంట్‌ను గమనిస్తున్నానని తెలిపాడు. ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమకు నాని ధన్యవాదాలు చెప్పాడు. సినిమాను తమదిగా భావించిన తీరు తనను ఎంతో సంతోషపెట్టిందన్నాడు. అదే సమయంలో సోషల్ మీడియాలో వస్తున్న ట్రోల్స్‌ను కూడా ప్రస్తావించాడు. సినిమాపై వచ్చే సరదా కామెంట్లను తాను చూస్తున్నానని చెప్పాడు. సినిమాపై వస్తున్న విమర్శలను కూడా నాని స్వీకరించాడు. విమర్శకులు, సమీక్షకులు చెప్పిన విషయాల నుంచి తాను నేర్చుకున్నానన్నాడు. 'ది ప్యారడైజ్' కోసం చాలా కష్టపడ్డామని తెలిపాడు. ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇవ్వాలనే ఉద్దేశంతో సినిమాను రూపొందించినట్లు చెప్పాడు. సినిమాను ప్రేక్షకులు ఎలా స్వీకరించాలనుకుంటే అలా స్వీకరించవచ్చని నాని అన్నాడు. సినిమాను మెచ్చుకోవాలా? విమర్శించాలా? అన్నది పూర్తిగా ప్రేక్షకుల నిర్ణయమేనని స్పష్టం చేశాడు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన 'ది ప్యారడైజ్'లో నాని జడల్ పాత్రలో కనిపించాడు. మోహన్‌బాబు, రాఘవ్ జుయల్, కయాదు లోహర్, సోనాలి కులకర్ణి కీలక పాత్రల్లో నటించారు. నాని నటన, యాక్షన్ సన్నివేశాలకు ప్రశంసలు వస్తున్నాయి. అదే సమయంలో కథనం, స్క్రీన్‌ప్లే, భావోద్వేగ సన్నివేశాలపై విమర్శలు వినిపిస్తున్నాయి. కథ, వీఎఫ్ఎక్స్, కొన్ని పాత్రల పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.

# వెండితెర పై చందమామలాంటి అందం..



కయాదు లోహర్

వెండితెరపై విరిసిన కలువనే 'కయాదు లోహర్' అనేది కుర్రాళ్లు చెప్పుకునే మాట. తమన్నా తరువాత 'మిల్కీ బ్యూటీ' అనే మాట ఏ హీరోయిన్ విషయంలో వాడొచ్చునా అనే ప్రశ్నకి ఆన్సర్ గా కనిపించే రూపమే కయాదు లోహర్. తమన్నాతో పోటీపడే మేనిఛాయతో ఎంట్రీ ఇచ్చిన ఈ సుందరి, అభిమానులను పెద్ద సంఖ్యలో సంపాదించుకోవడానికి ఎక్కువ సమయం తీసుకోలేదు. చక్కని కనుముక్కుతీరుతో పాటు అందుకు తగిన అభినయంతో ఈ బ్యూటీ ఆకట్టుకుంటూ వెళుతోంది. వరుస సినిమాలతో మరింత బిజీ అవుతోంది. సాధారణంగా ఒక భాషలో బిజీ అయిన తరువాతనే హీరోయిన్స్ మరో భాషలోకి ఎంట్రీ ఇస్తుంటారు. అలా కాకుండా వరుసగా వివిధ భాషల్లో అవకాశాలను సంపాదించుకోవడం చాలా తక్కువ మంది హీరోయిన్స్ విషయంలో జరుగుతూ ఉంటుంది. అలాంటి ఒక అరుదైన ఫీట్ కయాదు లోహర్ కూడా సాధ్యం చేసింది. కన్నడ సినిమాతో తన కెరియర్ ను మొదలుపెట్టిన ఈ చందమామ లాంటి అమ్మాయి, తెలుగు .. తమిళ .. మలయాళ .. మరాఠీ భాషలకు పరిచయం కావడానికి ఎక్కువ సమయం తీసుకోకపోవడం విశేషం. తన కెరియర్ ఆరంభంలోనే తెలుగులో శ్రీవిష్ణుతో 'అల్లూరి' .. విష్వక్సేన్ తో 'ఫంకీ' చేసిన 'కయాదు లోహర్'కి ఆ సినిమాలు సరిగ్గా ఆడక పోవడం వలన సరైన గుర్తింపురాలేదు. ఆ తరువాతనే యూత్ లో ఆమె క్రేజ్ పెరుగుతూ వెళ్లింది. ఇప్పుడు తమిళ .. మలయాళ ప్రాజెక్టులతో ఆమె ఫుల్ బిజీ. ఈ నేపథ్యంలోనే తెలుగులో ఆమె చేసిన మరో సినిమాగా 'ది ప్యారడైజ్' నిన్న థియేటర్లకు వచ్చింది. ఈ సినిమాలో కనిపించినంత సేపు తన అందంతో ఆమె ఆకట్టుకుంది. కాకపోతే ఆమె పాత్రకి సరైన ప్రాధాన్యత లేకపోవడం అభిమానులకు అసంతృప్తిని కలిగించింది. కయాదు గ్లామర్ కి తగిన సరైన ప్రాజెక్టులు .. పాత్రలు పడితే, తెలుగులోను ఆమె బిజీ కావడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది. ఆ రోజు త్వరలోనే వస్తుందేమో చూడాలి మరి.

# 'అతడు' రోజులొచ్చేశాయ్.. యంగ్ లుక్‌లో మహేశ్..

'అతడు' రోజులొచ్చేశాయ్.. యంగ్ లుక్‌లో మహేశ్..
రాజమౌళి సినిమా షూటింగ్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న మహేశ్
క్లీన్ షేవ్‌తో హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో సరికొత్తగా దర్శనం
మహేశ్ యంగ్ లుక్‌పై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం
సినిమాలోని యువకుడి పాత్ర కోసమే ఈ మార్పా అని ఊహాగానాలు
'అతడు', 'ఒక్కడు' నాటి లుక్‌ను గుర్తుచేస్తోందని ఫ్యాన్స్ సంబరాలు




సూపర్ స్టార్ మహేశ్ బాబు తన సరికొత్త లుక్‌తో ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టిస్తున్నారు. కొన్నేళ్లుగా గడ్డంతో రఫ్ లుక్‌లో కనిపించిన ఆయన, తాజాగా పూర్తిగా క్లీన్ షేవ్ చేసి మునుపటి కంటే యంగ్‌గా కనిపించడంతో అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ చిత్రం 'వారణాసి' షూటింగ్‌లో భాగంగా కాశీ షెడ్యూల్ పూర్తి చేసుకున్న మహేశ్, తాజాగా హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రత్యక్షమయ్యారు. ఆయన కొత్త లుక్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. ఎయిర్‌పోర్టులో ఎంతో ఉల్లాసంగా కనిపించిన మహేశ్, తనను ఫొటోలు తీస్తున్న కెమెరాలను చూసి నవ్వుతూ తన గడ్డం వైపు చూపిస్తూ 'గడ్డం లేదు' అన్నట్లుగా చిలిపి సైగలు చేశారు. ఈ దృశ్యాలు చూసిన ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. 51 ఏళ్ల వయసులో కూడా 24 ఏళ్ల కాలేజీ కుర్రాడిలా వెలిగిపోతున్నారంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. చాలా కాలం తర్వాత మహేశ్‌ను ఇలా క్లీన్ షేవ్‌లో చూడటంతో 'అతడు', 'ఒక్కడు' సినిమాల నాటి లుక్ గుర్తొస్తోందని, ఆ రోజులు మళ్లీ వచ్చేశాయని సంబరపడుతున్నారు. అయితే, మహేశ్‌లో ఈ ఆకస్మిక మార్పు వెనుక బలమైన కారణమే ఉందనే చర్చ సినీ వర్గాల్లో జోరుగా సాగుతోంది. రాజమౌళి సినిమా కోసం మహేశ్ గత రెండేళ్లుగా తన శరీరాకృతిని మార్చుకోవడంతో పాటు గడ్డంతో కూడిన రఫ్ గెటప్‌ను కొనసాగిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన రుద్ర అనే ట్రావెలర్‌గా, శ్రీరాముడిగా విభిన్న కోణాల్లో కనిపిస్తారని ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం సినిమాలో దాదాపు 15 నిమిషాల పాటు సాగే ఒక కీలక ఎపిసోడ్‌లో మహేశ్ 24 ఏళ్ల యువకుడిగా కనిపించనున్నారట. ఈ యువకుడి పాత్ర చిత్రీకరణ కోసమే మహేశ్ బాబు క్లీన్ షేవ్ చేసుకున్నారా? లేక కాశీ షెడ్యూల్ ముగియడంతో కాస్త రిలాక్స్ అయ్యేందుకు ఈ లుక్‌లోకి మారారా? అన్నది ఇప్పుడు తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. కారణం ఏదైనా మహేశ్ 'ఏజ్‌లెస్ హ్యాండ్‌సమ్' లుక్ అభిమానులకు పండగలా మారింది. ఈ మార్పు వెనుక ఉన్న అసలు రహస్యం తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చేవరకు వేచి చూడాల్సిందే.

# గిదా పద్ధతి రాహుల్: కేసీఆర్ టోన్‌లో ప్రియదర్శి క్రేజీ రిప్లై







నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన 'ది ప్యారడైజ్' చిత్రం మిశ్రమ స్పందనలు అందుకుంటోంది. ఈ సినిమాలో విలక్షణ నటుడు ప్రియదర్శి పోషించిన పూర్తి స్థాయి మాస్ పొలిటికల్ లీడర్ పాత్ర ప్రేక్షకుల నుంచి విశేష ప్రశంసలు అందుకుంటోంది. ముఖ్యంగా 'ఎమ్మెల్యే శంకరన్న'గా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని గుర్తుచేసేలా ఆయన చూపిన హావభావాలు, గెటప్, బాడీ లాంగ్వేజ్ సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ నేపథ్యంలో ప్రియదర్శి అద్భుత నటనపై తోటి నటుడు రాహుల్ రామకృష్ణ సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురిపించారు. ప్రియదర్శిని ఉద్దేశించి 'బాపూ.. ఇచ్చి పడేసినావు' అని రాహుల్ ట్వీట్ చేయగా... దానికి ప్రియదర్శి కేసీఆర్ శైలిలోనే అత్యంత సరదాగా బదులిచ్చారు. కేసీఆర్ గతంలో ఓ సమావేశంలో అన్న ఫేమస్ వ్యాఖ్యలను గుర్తుచేస్తూ "ఏమయ్యా రాహుల్.. గిదా పద్ధతి గొర్రెపిల్లని కోసి దావత్ ఇయ్యాలే" అంటూ రిప్లై ఇచ్చారు. వీరిద్దరి మధ్య సాగిన ఈ ఫన్నీ సంభాషణ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతూ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.